# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప / అన్నమయ్య

17 సోమవారం, జూన్ 2024 పేజీలు: 08


# భూమిని మాకు అమ్మకపోతే, మా ప్రతాపం చూపిస్తాం

### భూమి తమకి విక్రయించలేదని సర్పంచుల అక్కసు
### అధికార బలంతో తీవ్ర ఇబ్బందులకు గురిచేశారు
### బాధితురాలు అల్లాడి శ్రీలక్ష్మి ఆవేదన



మదనపల్లె,మేజర్ న్యూస్ : మీ భూమిని మాకు అమ్మకపోతే,మా ప్రతాం చూపిస్తామంటూ వైసీపీ పార్టీకి చెందిన ఇద్దరు సర్పంచులు కలిసి ప్రభుత్వ ఉద్యోగికి చెందిన లక్షలు విలువచేసే భూమి ఎవరికి దక్కకూడదని కక్ష పెంచుకున్నారు.ఒకరు సిటియం క్రాస్ రోడ్డు సర్పంచ్,మరొకరు కొత్తవారిపల్లి సర్పంచ్ ఇద్దరి కుళ్ళు కుతంత్రాలు బయట పడ్డాయి.భూమి వారికి అమ్మలేదని అక్కసుతో భూమికి ఆనుకుని ఉన్న పల్లెలో ఎవరైనా చనిపోతే ప్రజలను రెచ్చగొట్టి ఆ భూమిలో పాతిపెట్టించడం వీరి నైజం.బాధితురాలు అల్లాడి శ్రీలక్ష్మి కథనం మేరకు వివరాలు పెరం పాపిగాడు కొడుకు పేరం రామయ్య,పాపిగాడు మనవడు పేరం వెంకటప్పలకు డాక్యుమెంట్ నెంబర్ 1594/1966 సర్వేనెంబర్ 810లో 99 సెంట్లు భూమి కలదు.ప్రస్తుతం ఈ 99 సెంట్లు పేరం రామయ్య పేరు మీద కలదు.పేరం రామయ్యకు ఆరు మంది కొడుకులు.ఈ ఆరు మందిలో బోడిరెడ్డి గారి రామిరెడ్డి కుమారుడు బి.రామకృష్ణారెడ్డికి అమ్మేశాడు.డాక్యుమెంట్ నెంబర్ 9809/2007,9909/2007 రికార్డ్ కలదు.మాకు భూమిలో భాగం ఉందని సిటిఎం క్రాస్ గ్రామస్తులు కోర్టుకు వెళ్లారు.కొన్నాళ్ల తర్వాత రామకృష్ణారెడ్డికే భూమి చెందుతుందని కోర్టు 2011లో తీర్పునిచ్చింది. రామకృష్ణారెడ్డి నుంచి అల్లాడి శ్రీలక్ష్మి 2018లో 99 సెంట్లు భూమిని కొనుగోలు చేసింది.ఈమె పేరు మీద 1-బి,అడంగల్,పాస్ బుక్ ఒరిజినల్ ఉన్నాయి.25 లక్షల రూపాయలతో మోరీలు వేసుకొని,మా భూమి చుట్టూ కాంపౌండ్ వేసి పెట్టుకున్నాం.మా భూమిని సిటిఎం క్రాస్ రోడ్ సర్పంచ్,కొత్తవారిపల్లి సర్పంచులు ఇద్దరు వచ్చి భూమి అమ్మాలని కోరారు.భూమి అమ్మడం లేదని ఖరాఖండిగా చెప్పాము.డబ్బులు అయినా ఇవ్వకపోతే కూల్చేస్తామని బెదిరించారు.మా మీద కక్ష పెంచుకొని డిసెంబర్ 2022న తెల్లవారుజామున మూడు గంటల సమయంలో భూమి చుట్టూ నిర్మించుకున్న కాంపౌండును కూల్చేశారు.భూమికి ఆనుకుని ఉన్న గ్రామంలో ఎవరైనా వ్యక్తులు చనిపోతే మా పొలంలో పాతి పెట్టించారు.అప్పటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి మా మీద చెప్పితే కేసులు పెడతాం.అవసరమైతే మీ అంతు చూస్తామంటు బెదిరించారు.

### భూమి అమ్మకపోతే ఇన్ని ఇబ్బందులా
### బాధితురాలు అల్లాడి శ్రీలక్ష్మి ఆవేదన

మాకు హక్కు ఉన్నభూమిని ఇతరులకు అమ్మకపోతే ఇన్ని ఇబ్బందులు ఎదుర్కోవాలా అంటూ అల్లాడి శ్రీలక్ష్మి కన్నీటి ఆవేదన వ్యక్తం చేసింది.సిటిఎం క్రాస్ రోడ్ కొత్తవారిపల్లి పంచాయతీలలో ఎవరైనా చనిపోతే అధికార పార్టీ సర్పంచులు కుట్ర పన్ని మా భూమిలో పాతిపెట్టించడం న్యాయమా.అప్పటి అధికారులకు చెప్పిన వారు సర్పంచులకే కొమ్ము కాసారు.ప్రభుత్వ ఉద్యోగి కావడంతో అక్రమ కేసులు పెట్టి మరింత తీవ్ర ఇబ్బందులు పెడతారన్న భయంతో బాధను దిగమింగుతూ సైలెంట్ గా ఉన్నాం.వైసిపి పార్టీ మాజీ మంత్రి,ఎంపీల అండదండలతో రెచ్చిపోయి ఇటువంటి పనులకు పాల్పడిన వారిని ఉన్నతాధికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని అల్లాడి శ్రీలక్ష్మి కన్నీటిపర్యంతమైంది.

# ఆర్జేడి, డీఈఓలపై చర్యలు తీసుకోండి

### లోకేష్‌కి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి ఫిర్యాదు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: అవినీతి, అక్రమాలకు పాల్పడిన ఆర్జేడి రాఘవ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ లపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర విద్యా, ఐ.టీ శాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసి లిఖితపూర్వకంగా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వంలో డీఈవోగా, ఆర్జేడిగా వైసీపీ నాయకుని కన్నా అద్వానంగా పనిచేశాడు. ఇష్టానుసారంగా బదిలీలు చేయడం, ఉపాధ్యాయులను దూషించడం, మహిళా టీచర్లతో అసభ్యంగా ప్రవర్తించడం, ప్రైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించకున్నా అనుమతులు ఇవ్వడం లాంటి అనేక అక్రమాలు చేశాడు. కౌన్సిలింగ్ లేకుండా లంచాలు తీసుకుని బదిలీలు, డిప్యూటేషన్‌లు చేశాడు. ప్రశ్నిస్తే వారిని విధుల నుండి తొలగించేవారని రాష్ట్రంలో ఏ జిల్లాలో ఇవ్వని విధంగా టీచర్లు నిరసనలు చేయరాదని ఉత్తర్వులు కూడా ఇచ్చాడు. ఒక అధికారి చేయకూడని పనులన్నీ చేశాడు. 2023 మార్చిలో జరిగిన ఉపాధ్యాయ, గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులకు మద్దతుగా పనిచేశాడని. ఇతనిపై ఫిర్యాదు చేస్తే, ప్రతిగా ప్రెస్ మీట్‌లు పెట్టి నా అంతు తేలుస్తానని బెదిరించాడు. జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేసిన స్పందించలేదు. ఆఖరుకు గవర్నర్ విచారణకు ఆదేశించిన, రాష్ట్ర విద్యాశాఖ అధికారులు పట్టించుకోలేదు. వీరిద్దరూ ఎన్నికల ముందు ఒక ఉపాధ్యాయులతో 2 నుంచి 3లక్షల రూపాయలు వసూలు చేసి అక్రమ బదిలీలు చేశారు. వీరి అవినీతి అక్రమాలపై ఉపాధ్యాయ సంఘాలు అనేక సందర్భాలలో ఫిర్యాదు చేసిన ఎవరు స్పందించలేదు. ఇలాంటివారు విద్యాశాఖలో ఉండడానికి అర్హులు కారు. వెంటనే వీరిద్దరిని సస్పెండ్ చేసి అక్రమాలపై విచారణ జరిపించి, కఠినంగా శిక్షించాలని కోరారు.

# మనోవాంఛల త్యాగమే బక్రీద్

### రాష్ట్ర రవాణా, క్రీడా,యువజన శాఖ మంత్రి రాముడు



రాయచోటి మేజర్ న్యూస్: ముస్లింల ప్రధాన పండుగలలో రంజాన్, బక్రీదు ముఖ్యమైన పండుగలని, బక్రీదు పండుగను మహమ్మదీయ సోదరులు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా జరుపుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, క్రీడా,యువజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. దైవారాధన విశిష్టతను ప్రచారం చేసే నిమిత్తం ఒక మహనీయుడు చేసిన నిరుపమాన త్యాగ శీలతకు ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారనారు. బక్రీద్ ను ఈదుజ్జహాగా కూడా పిలుస్తారనీ, ప్రతి ముస్లిం పంచ సూత్రాలను తప్పకుండా ఆచరించాలన్నారు.

### బక్రీద్ పరమార్థం..

బక్రీద్(ఈదుజ్జహా) బలినిచ్చే పండుగ. ఈదుజ్జహా అంటే ప్రాణార్పణ చేసే పర్వమని అర్థం. మహా ప్రవక్తగా ప్రణతి కెక్కి 'హజ్రత్ ఇబ్రహీ' ఓ రోజు తన ఏకైక కుమారుడు ఇస్మాయిల్ ను దైవసన్నిధిలో బలి ఇస్తున్నట్లు కల కంటాడు. దేవుడు తన కుమారుడిని త్యాగం చేయమని కోరుతున్నాడని భావిస్తాడు. కళ్లకు గంతలు కట్టుకుని తన కుమారుని మెడపై కత్తి పెట్టి బలి ఇవ్వడానికి సిద్ద మవుతాడు. ఇస్మాయిల్ స్థానంలో ఒక పొట్టేలు ఉంటుంది. ఇబ్రహీం అనన్యమైన త్యాగాన్ని మెచ్చిన అల్లా ఇబ్రహీంను ఇమామ్గా నియమించినట్టు చెబుతారు. ఈ గాథ ప్రతిరూపమే బక్రీద్. అప్పటి నుంచి బక్రీద్ రోజున ముస్లింలు పొట్టేలు, మేకను ఖుర్బాని రూపంలో దానం చేస్తారు.

### ఖుర్బాని..

బక్రీద్ పశుబలి కోసమే నిర్దేశితమైందని భావించడం పొరపాటు. మానవాళిలో ఆవరించి ఉన్న పశుత్వాన్ని అరికట్టి, నిష్కళంక హృదయులుగా ఉండడమనేది దైవానికి ప్రీతికరమని బక్రీద్ అంతర్భోధం. బక్రీద్ పండుగ రోజు నమాజ్ పూర్తయిన తర్వాత పొట్టేలును బలి ఇస్తారు. దీన్నే ఖుర్బాని అంటారు. ఖుర్బాని ఇచ్చిన పొట్టేలు మాంసాన్ని మూడు భాగాలు చేస్తారు. ఒక భాగాన్ని పేదలకు, మరో భాగాన్ని బంధువులకు దానం చేస్తారు. మూడో భాగాన్ని ఇంట్లోనే వండి స్నేహితులకు, ఆత్మీయులకు విందు ఏర్పాటు చేస్తారు.

# మెరుగైన రహదారులతో అభివృద్ధి

### సర్వేలోనే జాతీయ రహదారి - రెండు వరుసల రోడ్డు కోసం ఎదురుచూపు



రాజుపాళెం,మేజర్ న్యూస్: జిల్లాలోని వేంపల్లి నుంచి చాగలమర్రి వరకు రెండు వరసల జాతీయ రహదారి నిర్మాణానికి సర్వే జరిగింది. ఇప్పటికే రెవెన్యూ యంత్రాంగం కూడా జాతీయ రహదారి నిర్మాణానికి కొలతలు వేశారు. ఇప్పుడున్న రోడ్డుకు ఇరువైపులా హద్దులను కూడా ఏర్పాటు చేశారు నేషనల్ హైవే అథారిటీ జిపిఎస్ పరికరాలతో కొలతలు వేసి అందుకు అవసరమైన అంచనాలను రూపొందించారు. ఇప్పటికే జాతీయ రహదారికి భూసేకరణలో భూమి కోల్పోతున్న రైతుల వివరాలను కూడా నమోదు చేశారు. ఈ రహదారి ని కడప-కర్నూల్ జాతీయ రహదారి నెంబర్- 40 నంద్యాల జిల్లాలోని మండల కేంద్రమైన చాగలమర్రి వద్ద అనుసంధానం చేస్తారు. ఇన్ని రోజులు సార్వత్రిక ఎన్నికల విధుల్లో అందుకు సంబంధించిన అధికారులు ఉన్నందువల్ల జాతీయ రహదారికి సంబంధించి పూర్తి సర్వే జాబితాను సిద్ధం చేయడంలో ఆలస్యం జరిగింది ప్రస్తుతం ఎన్నికలు పూర్తి అయినందువల్ల జాతీయ రహదారి సంబంధించిన సర్వే ఇతరత్రా పనులు వేగవంతం అయితేనే అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. గతంలో రాజుపాళెం మండల పరిషత్ కార్యాలయంలో జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ అధికారి ఆధ్వర్యంలో రహదారికి భూమి కోల్పోతున్న రైతులతో త్రిజీ సమావేశాన్ని కూడా నిర్వహించారు. రెండు వరుసల్లో రోడ్డు నిర్మాణం జరిగే జాతీయ రహదారి వల్ల ఈ ప్రాంతం అభివృద్ధి చెందడమే కాకుండా రోడ్డు ప్రమాదాల నివారణ వివిధ ప్రాంతాలకు త్వరితగతిన వెళ్లేందుకు మార్గంసుగమం అవుతుంది. వాహనాల రాకపోకలు, సదురు 8లో

# ప్రజల శ్రేయస్సు,రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి పాలన

## బీజేపీ సీనియర్ నాయకులు రమణా రెడ్డి స్పష్టం



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజల శ్రేయస్సు,రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ఎన్డీఏ కూటమి పాలన సాగుతుందని బీజేపీ సీనియర్ నాయకులు రమణా రెడ్డి స్పష్టం చేశారు.మదనపల్లి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన మహమ్మద్ షాజహాన్ బాషాను ఆదివారం భాజపా నాయకులతో కలిసి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ ఏపీలో ఎన్నడూ లేనివిధంగా కూటమి అభ్యర్థులు 164 ఎమ్మెల్యే,21 ఎంపీ స్థానాల్లో విజయం సాధించి చరిత్ర సృష్టించారన్నారు.చంద్రబాబు మంత్రిమండలిలో సామాజిక న్యాయంతో పాటు, మూడు పార్టీలకు సముచిత స్థానం కల్పించాలన్నారు. కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాలు,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే పథకాలు కలగలిసి ఏపీ ప్రజలకు అద్భుత పాలన అందించ నున్నారన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా నేతృత్వంలో మదనపల్లి నియోజవర్గం పూర్వ వైభవం సంతరించుకుంటుందన్నారు. ఇప్పటికే ఒక పర్యాయం ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయనకు నియోజకవర్గాన్ని ఎలా అభివృద్ధి చేయాలో అవగాహన ఉందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో వికసిత్ సంకల్ప భారత్ కార్యక్రమం ద్వారా ప్రజలకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రూరల్ మండలం అధ్యక్షులు వసంతకుమార్, బొజ్జప్ప, గంధర్వ రెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అభినందనల వెల్లువ



రామసముద్రం,మేజర్ న్యూస్ : శాసనసభ్యుడి హోదాలో రామసముద్రం మండలానికి మొదటిసారి విచ్చేసిన మదనపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు అభినందనలు వెల్లువెత్తాయి. మండలంలోని అన్ని పంచాయతీల నాయకులు వందల సంఖ్యలో విచ్చేసి ఆయనకు కండువాలు కప్పి పుష్ప గుచ్ఛాలతో, గజమాలలతో, పూలమాలలతో, శాలువాలతో అభినందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రామసముద్రం మండలం ఇంక అభివృద్ధి పథంలో నడుస్తుందని,దానికి నిర్వచనం 2009 నుండి 14 వరకు జరిగిన అభివృద్ధి దానికి నిదర్శనమని తెలిపారు. అభినందించిన వారిలో మండల టిడిపి అధ్యక్షుడు విజయ్ కుమార్ గౌడ్,రెడ్డివారి శ్రీనివాస్ గౌడ్, మాజీ అధ్యక్షులు కృష్ణంరాజు, నారాయణరెడ్డి, చిన్నుస్వామి, రాజేష్ స్వామి, బద్రీనాథ్ శెట్టి, దినేష్ శెట్టి,మాజీ జెడ్పిటిసిలు శివ శంకర,ముని వెంకటస్వామి, దిగువపాల్యం బాలాజీ,ఎల్.శివ,ప్రశాంత్ రెడ్డి,రూపేష్ రెడ్డి, కల్లు రమేష్ జంగాలపల్లి, ఆర్.కమతంపల్లి టిడిపి నాయకులు తిమ్మప్ప, శ్రీనివాసులు, వెంకటేష్, రామచంద్ర, అశోక్ ఐటీడీపీ, చెంబకూరు ఇలియాజ్ భాషా, యువత టేకుపల్లి రామ్మూర్తి,వికాస్ స్వామి, రంగాని వెంకటేష్, విజయ్ కుమార్, కృష్ణమోహన్, శ్రీనివాసులు, రెడ్డెప్పనాయుడు, మూర్తి, నాగరాజ మండలంలోని సీనియర్, యువ నాయకులు ఎమ్మెల్యే షాజహాన్‌భాషను అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

# జగనన్న గృహ నిర్మాణ పథకంపై విచారణ జరిపించాలి

## ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి



పులివెందుల. మేజర్ న్యూస్: కడప జిల్లా పులివెందుల మున్సిపాలిటీలో జగనన్న గృహ నిర్మాణ పథకం కింద మంజూరు చేసిన 8000 ఇళ్లపై విచారణ జరపాలని కోరుతూ ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెదేపా ఎమ్మెల్సీ భూమి రెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి పదవిలో ఉన్న ప్పుడు ఇల్లు లేని పేదలకు 8000 ఇళ్లను మంజూరు చేశారని. అర్హులైన లబ్దిదారులు లేకున్నా అందరినీ ఎంపిక చేశారు. ధనవంతులకు, ఇతర ప్రాంతాల వారికి, ఉద్యోగులకు ఇళ్లను మంజూరు చేశారని దీనికి సంబంధించి అనేక ఫిర్యా దులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించలేదని తెలిపారు. ఇళ్ల మంజూరు కుంభకోణంలో కీలక పాత్ర వహించిన అప్పటి కడప జిల్లా జాయింట్ కలెక్టర్, అప్పటి పులివెందుల మున్సిపల్ కమిషనర్ పై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని, అలాగే ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిన వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, సంబంధిత నకిలీ లబ్దిదారులపై కూడా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



చక్రాయపేట. మేజర్ న్యూస్: చక్రాయపేట మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ గండి వీరాంజనేయ స్వామి ఆలయాన్ని ఆదివారం కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి వారి కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. వీరికి ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరిస్వామి, రాజాస్వామి ఆలయ మర్యాదలతో దర్శనం చేయించి, తీర్థ ప్రసాదాలు, స్వామివారి చిత్రపటంతో పాటు వేద ఆశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభిమాని కమలాపురం పట్టణ వాస్తవ్యులు పాలగిరి సుబ్బారెడ్డి శాశ్వత నిత్యాన్న దాన పథకానికి 1,00,116 విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ షరీఫ్, జూనియర్ అసిస్టెంట్ రవి చంద్రారెడ్డి పాల్గొన్నట్లు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి తెలిపారు.

# కనక దుర్గమ్మకు మొక్కు తీర్చుకున్న బీజేపీ ప్రధాన కార్యదర్శి



చాపాడు మేజర్ న్యూస్ : భారత ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ మూడవసారి గెలిచి ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినంత వరకు నా గడ్డాన్ని పెంచు తాను అని శబధం చేసి, గెలిచిన తర్వాతనే నాయొక్క గడ్డమును విజయవాడ కనక దుర్గమ్మ దగ్గర మొక్కు చెల్లిస్తానని చాపాడు మండలం తిప్పిరెడ్డిపల్లెకు చెందిన మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి లోమడ సుబ్బారామిరెడ్డి కోరుకున్నారు. కోరుకున్న ప్రకారము నరేంద్ర మోడీ మూడోసారి ప్రధాన మంత్రిగా ఎన్నికై ఆదివారం ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్నందున తన గడ్డాన్ని ఆదివారం విజయవాడ కనకదుర్గమ్మ గుడి నందు మొక్కుగా సమర్పించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, బీజేపీ నాయకులు సత్య కుమార్‌ను కలవడం జరిగిందని తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీకి సిసలైన రథసారథి వెంకటరమణ నాయుడు



పుల్లంపేట మేజర్ న్యూస్ పుల్లంపేట మండలంలో లింగుట్ల వెంకట రమణ నాయుడు తెలుగు దేశం పార్టీకి మారుతీరుగా చాలా మనీ అవుతు న్నారు. ఆయన సాదు శీలుడు. ఆజాను బహుదు. మండలంలో అందరిలో కలిసి పోయి, అందరినీ కలుపుకొని తెలుగుదేశం పార్టీకి బలం చేకూర్చే నాయకుడు. గతంలో ఆయన తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులుగా ఉంటూ, అందరి లోనూ మచ్చలేని నాయకుడిగా ఎదిగారు. ఆయన సాహస సీలి. ధైర్యశాలి. ప్రజా క్షేమమే పరమావధిగా భావించే నాయకుడు. వ్యయ ప్రయాసలు ఎదుర్కొనుటకు సంసిద్ధుడు. ఉత్తమ ప్రజా సేవకుడు. సద్గుణ సంపన్నుడు. పరిపాలనా అధ్యక్షుడు. ఈయన మండల అధ్యక్ష సారథ్యం వహిస్తే, మండలం అన్ని విధాల అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజలు భావిస్తు న్నారు. గతంలో మండల సారథ్యం వహించిన వారిలో సమర్థులు లేకపోవడం తో, పార్టీలు అనైక్యత చోటు చేసుకున్నది. కాకపోతే, రూపానంద రెడ్డి లాంటి సమర్ధుడైన నాయకుడు నియోజకవర్గ పగ్గాలు చేపట్టడంతో పార్టీకి పూర్వ వైభవం వచ్చింది. అట్లాగే మండలంలో కూడా సమర్ధుడైన నాయకుడు ఉంటే ఎంతో బాగుంటుందని ప్రజలు భావిస్తున్నారు. పార్టీ నాయకత్వం బాధ్యతలు చేపట్టిన వారు కక్ష సాధింపు చర్యలు పైన దృష్టి సారిస్తే, పార్టీ ప్రతిష్ట దెబ్బ తినే అవకాశాలు ఉన్నాయని పరిశీలకులు భావిస్తున్నారు. పార్టీ నాయకత్వ బాధ్య తలు చేపట్టాలా అంటే దీర్ఘశాంతం, దయాళత్వం, మంచితనం, సాధు గుణం, అందరినీ కలుపుకుని పోయే మనస్తత్వం ఉంటే బాగుంటుందని అనుభవజ్ఞులు వెల్లడిస్తున్నారు. అవన్నీ లింగుట్ల వెంకటరమణనాయుడులో ఉన్నందువలన ఆయనే సమర్ధుడైన నాయకుడిగా అధిష్టానం ఎన్నుకుంటే, ఎంతో ప్రయోజనకరముగా ఉంటుందని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ విషయంలో పార్టీ అధిష్టానం పరిశీలించి సమర్ధుడైన నాయకుడే పుల్లంపేట మండల అధ్యక్షులుగా ఎన్నుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# మోడీ ప్రధానమంత్రి అయినందుకు సంబరాలు



పుల్లంపేట మేజర్ న్యూస్ :భారత ప్రధాని నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాన మంత్రి అయినందుకు ఆదివారం నాయకులు కార్యకర్తలు పుల్లంపేట మండలంలోని పుత్తనవారిపల్లి గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమాలు పుల్లంపేట మండల బిజెపి అధ్యక్షులు గడికోట రామకృష్ణ ఆధ్వ ర్యంలో జరిగాయి. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి బిజెపి రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాద్ రెడ్డి ,మండల అధ్యక్షులు గడికోట రామకృష్ణ బిజెపి సీనియర్ నాయకులు సాదు సుబ్బరాయుడు, తదితరులు ప్రసంగించారు. ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ప్రపంచ దేశాల్లోనే ఆయనకు మంచి గుర్తింపు వచ్చిందని తెలియజేశారు. దాంతో ప్రజలు ఆయననే మూడవసారి ప్రధానిగా ఎన్నుకున్నారని వివరించారు దేశంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వాలు రావడం ఎంతో సంతోషదాయకమని వారు తెలియజేశారు. ప్రజలందరూ ఎన్డీఏకి ఓటు వేసి బలపరిచినందుకు ప్రజలందరికీ వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నూకల పరమేష్, కిషన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు కంబాల శ్రీనివాసులు,యువమోర్చా అధ్యక్షుడు కమలాపురం మనోహర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యుడు రామసుబ్బారెడ్డి, పుల్లంపేట మాజీ మండల అధ్యక్షుడు యనమల సుబ్బయ్య, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు, మాజీ అధ్యక్షులు శంకర్రాజు, మరియు జిల్లా, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# జమ్మలమడుగు తహసీల్దార్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపించాలి



జమ్మలమడుగు మేజర్ న్యూస్ జమ్మలమడుగు తహసీల్దార్ కరుణాకర్ మీద ఎన్నికల నిధుల దుర్వినియోగం పై చర్యలు తీసుకోవాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ డిమాండ్ చేశారు.ఎన్నికల నిధుల దుర్వినియోగం పై సిపిఐ కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలు సందర్భంగా రాష్ట్రఎన్నిక సంఘం దాదాపు కోటి అరవై లక్షలు పైగా నిధులు విడుదల చేసింది. ఈ నిధులను ఎన్నికల విధులలో పాల్గొన్న క్రింది స్థాయి సిబ్బందికి పారితోషకం తో పాటు వారికి భోజనసదుపాయాలు, రవాణా ఖర్చులు, మౌలికసదుపాయాలు ఏర్పాటు కోసం వినియోగించక పోవడం బాధాకరమైన విషయం. ఈ విధులలో పాల్గొన్న క్రింది స్థాయి సిబ్బంది అయిన విఆర్ఏ, అంగన్వాడీలు, ఆశ వర్కర్స్, ఏఎన్ఎమ్ లు, మున్సిపల్ పారిశుధ్య కార్మికులు మొదలైన వారందరికీ పారితోషకం ఇవ్వాలిసి ఉండగా వారికి ఇవ్వకపోగా కనీసం భోజనాలు కూడా కల్పించలేదని, ఈ నిధులతో ఎమ్ఆర్ఒ, డిప్యూటీ ఎమ్ఆర్ఒ లగ్జరి ఫర్నిచర్ కొన్నట్లు గత వారం రోజులు గా వివిధ పత్రికలలో కథనలు వెలువడడం జరిగింది.దీని పైన ఆర్ డిఒ స్థాయి అధికారి చేత విచారణ జరిపించాలి. ఈ విచారణ జరిగే క్రమంలో తహసీల్దార్ మరియు డిప్యూటీ తహసీల్దార్ లను విధులకు దూరంగా ఉంచి విచారణ జరపాలి.వీరు విధుల్లో ఉండి విచారణ జరిగితే మొత్తం విచారణ అంతా కూడా తప్పుదోవ పట్టే అవకాశం ఉంది. విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలి. ఇలాంటి అవినీతికి అక్రమాలకు పాల్పడే అధికారులమీద జిల్లా కలెక్టర్ నిఘా ఉంచాలని కోరుకుంటున్నాము.

# కారు ఢీకొని రైతుకు తీవ్రగాయాలు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ కారు ఢీకొని రైతు పరిస్థితి విషమించిన ఘటన ఆదివారం మదనపల్లె మండలంలో జరిగింది. మదనపల్లె తాలూక పోలీసుల కథనం మేరకు .. చిత్తూరు జిల్లా, పుంగనూరు మండలం, చంద్ర మాకులపల్లెకు చెందిన రైతు నారాయణరెడ్డి (62) చికెన్ కొన డానికి మదనపల్లె మండలంలోని మొలకలదిన్నె క్రాస్ వద్దకు ఆదివారం ఉదయం వచ్చాడు. చికెన్ తీసుకుని తిరిగి ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటు తుండగా, ఓ కారు వేగంగా వచ్చి ఢీకొని వెళ్లిపోయింది. ఈ ప్రమాదంలో కాళ్లు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్ళాడు. స్థానికులు గమనించి బాధితున్ని వెంటనే చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం అక్కడి నుంచి రుయా అస్పత్రికి వెళ్లారు. కేసు దర్యాప్తులో ఉందని సీఐ శేఖర్ తెలిపారు.

# ఆస్తిలో వాటా అడిగిన చెల్లెలుపై అన్న దాడి



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : ఆస్తిలో వాటా అడిగిన చెల్లెలుపై అన్న కర్రతో దాడి చేసిన ఘటన నిమ్మనపల్లె మండ లంలో జరిగింది. లోకేష్ రెడ్డి కథనం మేరకు .. మండలం లోని పారేసు వారి పల్లెకు చెందిన రామ కృష్ణ చెల్లి రమాదేవి అదే గ్రామంలో ఉంటుంది. తల్లిదండ్రులు పసుపు కుంకుమకు ఇచ్చిన 2 ఎకరాలను తనకు ఇవ్వాలని శనివారం రాత్రి రమాదేవి అన్నను నిల దీసింది. దీంతో ఆగ్రహించిన రామకృష్ణ తన చెల్లెలుపై కర్రతో దాడిచేసి తీవ్రంగా గాయపరచగా, కుటుంబీకులు గమనించి బాధితురాలని వెంటనే చికిత్సల కోసం మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు

# అన్నదమ్ములు ఆస్తిలో వాటా ఇవ్వలేదని ఆత్మహత్య



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : అన్నదమ్ములు ఆస్తిలో వాటాలు ఇవ్వలేదని ఓ దివ్యాంగుడు ఆదివారం సాయంత్రం పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న విషాదకర ఘటన రామసముద్రం మండలంలో కలకలం రేపింది. ఘటనకు సంబంధించి రామసముద్రం ఎస్సై చంద్రశేఖర్ తెలిపిన వివరాల మేరకు. మండలంలోని ఆర్ నడింపల్లి పంచాయతీ, దిగువ నల్లప్పగారి పల్లెకు చెందిన ఆర్.నారాయణ స్వామి (56)కు తన అన్నలు రవణప్ప, రాజన్న గత రెండు సంవత్సరాలుగా 7 ఎకరాల భూమిలో నారా యణ స్వామికి వాటా పంచలేదు. వారితో విసిగిపోయిన నారాయణ స్వామి, తన భార్య మంజులతోపాటు ఇద్దరి పిల్లలను తీసుకుని బీ కొత్తకోట లోని ఆలేటి వారి పల్లెల్లోని అత్తగారి ఇంటికి వెళ్లిపోయాడు. రెండేళ్ల తర్వాత శనివారం తిరిగి రామసముద్రం మండలంలోని దిగువ నల్లప్ప గారి పల్లెకు వచ్చి అన్న రాజన్న రవణప్పలను ఆదివారం నారాయణస్వామి నిలదీశాడు. ఆస్తిలో వాటాలు ఇవ్వడానికి కుదరదని అన్నదమ్ములు తెగేసి చెప్పడంతో తీవ్ర మనస్తాపం చెందిన బాధితుడు, ఇంటివద్దే అన్నదమ్ములు చూస్తుండగానే ముందుగా వెంట తెచ్చుకున్న పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తనకు అన్నదమ్ములు మోసం చేశారు అందుకే పురుగుమందు తాగి చనిపోతున్నానని భార్య పిల్లలకు ఫోన్ చేసి చెప్పాడు. స్థానికులు బాధితున్ని మదనపల్లికు తరలించగా, ఆసుపత్రికి చేరుకున్న నారాయణస్వామి భార్య మంజులమ్మ పిల్లలు భర్త కోమలో ఉండడాన్ని చూసి కన్నీరు మున్నీరుగా విలపించారు. డాక్టర్లు మెరుగైన వైద్యం అందించినప్పటికీ నారాయణస్వామి కోల్పోకుండా కళ్ళు మూశాడు. అన్నదమ్ముల కారణంగానే తన భర్త చని పోయాడని మరికొన్ని భార్య మంజులమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. ఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

# శాంతియుతంగా బక్రీద్ జరుపుకోవాలి ఎస్సై వెల్లడి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం సోమవారం బక్రీద్ పండుగ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలు హిందువులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి బక్రీద్ పండుగను శాంతి సామరస్య పూర్వ కంగా జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా హిందూ ముస్లింల సఖ్యత గా ఉండాలని ఆయన తెలియజేశారు చిట్వేలి ప్రాంతం హిందూ ముస్లిం లో ఉన్నంత సఖ్యతగా ఎక్కడ ఉండరని మంచి సంప్రదాయం గల పట్టణం చిట్వేలని ఆయన తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ముస్లిం నాయ కులు కరీముల్లా గులాం భాష మస్తాన్ వెంకటసుబ్బయ్య గోపాల్ పాల్గొన్నారు.

# వాహనం ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు



పుల్లంపేట మేజర్ న్యూస్: మండలంలోని పుత్తన వారి పల్లి దగ్గర జాతీ య రహదారిపై ఆదివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓబులవారి పల్లి మండలం గాదుల గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి కాలు పూర్తిగా దిగిపోయి తీవ్రంగా గాయ పడ్డాడు. వివరాల్లోకెళ్తే మండలానికి ఓబులవారిపల్లె మండల గాదెల గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తి తన పని నిమిత్తం రాజంపేటకు ద్విచక్ర వాహనం వెళ్తుండగా పుల్లంపేట మండల పుత్తనవారి పల్లె గ్రామం వద్దకు రాగానే ఎదురుగా గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో కాలు పూర్తిగా ఎగిరి పక్కన పడింది వెంటనే స్థానికులు పోలీసు లకు సమాచారం అందించగా పోలీసులు వెంటనే రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# బడికి వస్తా-బడికి తెస్తా

తెలుగు ఉపాధ్యాయుడు పాణ్యం నారాయణ



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సూచనల మేరకు బడికి వస్తా కార్యక్రమంలో భాగంగా చిన్న వరం పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు పాణ్యం నారాయణ చిన్న వరం పాడు నా కాంప్లెక్స్ పరిధిలో ఉన్న చుట్టుపక్కల 1వ నెంబర్ కాలనీ 2వ నెంబర్ కాలనీ దిగువపల్లి ఐ ఎల్ రాజు పల్లి గొల్లపల్లి గ్రామాలలో ఆదివారం కూడా అంకితభావం తో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సుడిగాలి పర్యటన పర్యటన నిర్వహించారు గత మూడు రోజులు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా పాణ్యం నారాయణ మాట్లాడుతూ చిన్నవరంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిధిలో ఉన్న గ్రామాలలో పర్యటించి విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపాలని వివరించి పదిమంది విద్యార్థులను పాఠశాలలో చేర్పించడం జరిగిందని సామాన్య మధ్య తరగతి ప్రజానీకం అంతా గమనించి ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి పాఠశాలలను ఉపాధ్యాయులను కాపాడుకుని భవిష్యత్ తరాలకు అందిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాణ్యం నారాయణ వెల్లడించారు.

## ముక్కా రూపానంద రెడ్డిని సన్మానించిన సిపిఐ నాయకులు



ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ రైల్వే కోడూరు నియోజక వర్గం ఇన్చార్జి ముక్కా రూపానంద రెడ్డిని సిపిఐ నాయకులు జ్యోతి, చిన్నయ్య గానిగిపెంట ఆదినారాయణ చింతలపూరి నాగమ్మ సెల్వన్ కుమార్ మోడీ శివయ్య ఈరి లక్ష్మీనారాయణ బీదం రాజా రేవూరి శంకరయ్య చెంగయ్య కటారి గోపాల్ మండల అధ్యక్షులు దార్ల సుధాకర్ మూరముట్ల నరసింహులు సిసిద్ధమ్మ, ఎం శివకుమార్ కలిసి ముక్కా రూపనంద రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

FORM NO. 14
[See Regulation 33(2)]
By Regd. A/D, Dasti failing which by Publication.

**OFFICE OF THE RECOVERY OFFICER - I/II DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)**

**1st Floor, Triveni Complex Abids, Hyderabad 500001**

**DEMAND NOTICE**

**NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANK-RUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961.**

**RC/669/2020** **08-05-2024**

**State Bank of India Versus**
**M/S. Goutham Flyash Bricks And Another**

To
(CD 1) M/S. Goutham Flyash Bricks
963/1, Ayyaavaripalle Road, Chinna Cheppali, Kamalapuram,
Kadapa Dist.-516 289

(CD 2) Sri U. Maheshwar Reddy D.No. 7/24, Kondayapalli, Kamalapuram, Kadapa Dist.-516 289, Andhra Pradesh

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Presiding Officer, DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD (DRT 2) in **OA/3649/2017** an amount of **Rs 2573190.61 (Rupees Twenty Five Lakhs Seventy Three Thousands One Hundred Ninety And Paise Sixty One Only)** along with pendentellite and future interest @ 13 % Simple Interest Yearly **w.e.f. 11/07/2018** till realization and costs of Rs **26000 (Rupees Twenty Six Thousands Only)** has become due against you (Jointly and severally/ Fully/Limited).

**2.** You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

**3.** You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

**4.**You are hereby ordered to appear before the undersigned on 03/07/2024 at 10:30 a.m. for further proceedings.

**5.** In addition to the sum aforesaid, you will also be liable to pay:

(a) Such interests as is payable for the period commencing immediately after this notice of the certificate / execution proceedings.

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and warrants and other processes and all other proceedings taken for recovering the amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **08/05/2024**

**Recovery Officer**
**DEBTS RECOVERY TRIBUNAL HYDERABAD(DRT 2)**

# అంజననను దర్శించికున్న కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్య రెడ్డి



చక్రాయపేట మేజర్‌న్యూస్ : ప్రసిద్ధిగాంచిన శ్రీ గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న కమలాపురం శాసనసభ్యులు పుత్తా చైతన్య రెడ్డి కుటుంబ సభ్యులు ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. వీరికి దేవస్థానం సిబ్బంది ప్రధాన అర్చకులు కే శ్రీ స్వామి రాజా స్వాములు పూర్ణకుంభముతో స్వాగతం పలికారు. అలాగే ఆలయ మర్యాదలతో దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభిమాని కమలాపురం పట్టణ వాస్తవ్యులు బోనగిరి సుబ్బారెడ్డి గారు శ్వాసిత నిత్య అన్నదానం పథకానికి ఒక్క లక్ష 110 రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ షరీఫ్, నియర్ అసిస్టెంట్ రవిచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నట్లు గండి దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందారెడ్డి తెలిపారు.

# సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న**




వేంపల్లె,మేజర్‌న్యూస్: భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లింగన్న ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం స్థానిక జీటీ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు, ఉపాధ్యక్షుడు చల్లా బాలాజీలతో కలిసి ఆయన మాట్లాడారు. గత పాలక ప్రభుత్వం తమకు సంబంధించిన సంక్షేమ బోర్డును పూర్తిగా నిర్వీర్యం చేసిందని మండిపడ్డారు. సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి పార్టీలు సంక్షేమ బోర్డు, ఇతరత్రా హామీలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారన్నారు. కూటమి ఆధ్వర్యంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న క్లయిమ్స్, తమ పిల్లలకు స్కాలర్‌షిప్, పనిముట్లు, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, దస్తగిరి, శ్రీనివాసులు, చలపతి, బుజ్జి బాబు, సిద్దయ్య, టోపి, కృష్ణయ్య, అంజీ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో పోలేరమ్మకు పొంగళ్ళు



అట్లూరు, మేజర్‌న్యూస్: అట్లూరు మండలం లోని రెడ్డిపల్లి గ్రామంలో గ్రామ దేవత పోలేరమ్మ తల్లికి పొంగళ్ల కార్యక్రమాన్ని ఆదివారం గ్రామంలోని భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు గ్రామంలో సద్దన్నం కార్యక్రమం తో పాటు గ్రామ దేవత ఎదుట పొంగల్లు సమర్పించిన అనంతరం గ్రామ దేవతకు కోడిపుంజులు పొట్టేళ్లు బలి ఇచ్చి తమ మొక్కులను తీర్చుకున్నట్లు ఆలయ ధర్మకర్త డబ్బు గుడ్ల వెంకటేశ్వర్లు యాదవ్ , సర్పంచ్ నాగం నర్సారెడ్డి, నాగం లక్ష్మీనరసారెడ్డి, మాజీ సర్పంచ్ ఐతయ్య యాదవ్ , డబ్బు గుడ్ల వెంగయ్యయాదవ్, బుర్రికృష్ణ యాదవ్ , సంద్ర. శ్రీనివాస్ యాదవ్ ,డబ్బు గుడ్ల రమణయ్య యాదవ్ , కొండ్రెడ్డి లక్ష్మిరెడ్డి, జంగిటి ఎద్దులయ్య, పైడి మునయ్య, జంగిటి సుబ్బరాయుడు, కొండ్రెడ్డి పెంచల్ రెడ్డి, కొండ్రెడ్డి నరసింహారెడ్డి, పైడి పెద్దఎల్లయ్య నారాయణరెడ్డి,పొడమేకల.రమణ యాదవ్ తదితర గ్రామ ప్రజలు పెద్దల ఆధ్వర్యంలో జరిగాయని రాత్రి పోలేరమ్మ దేవాలయం దగ్గర పాట కచేరి ఏర్పాటు చేయడంతో జనం తండోపు తండాలుగా చేరుకున్నారని నేడు సోమవారం బండలాగుడు పోటీలు కలవని ఈ బండలాగుడు పోటీలు అనంతరం మూడు రోజులు జాతర కార్యక్రమం పూర్తవుతాయని తెలిపారు.

# ఆకాశానందుతున్న కూరగాయల ధరలు

**సామాన్యులకు పట్ట పగలు చుక్కలు**



కమలాపురం మేజర్ న్యూస్. సహజంగా వేసవి రాగానే కూరగాయల ధరలు పెరుగుతాయి. వర్షాకాలం ప్రారంభం కాగానే ధరలు కాస్త తగ్గుతాయి. కానీ ఈ సంవత్సరం అందుకు భిన్నంగా ఎండాకాలం ధరలు నామమాత్రంగా పెరిగి, వర్షాకాలం మొదట్లో ధరలు అమాంతం చుక్కలను తాకుతున్నాయి. ఉల్లిపాయల నుంచి కూరగాయల వరకు అన్ని ధరలు పెరగడంతో సామాన్యుల పరిస్థితి దారుణంగా తయారయింది. కూరగాయలు, ఉల్లిపాయలు కొనలేని ధరలు ఏం కొనేటట్టు లేదు ఏం తినేటట్టు లేదు అంటూ సామాన్యులు కూరగాయలను, ఉల్లిపాయలను కొనాలంటే లబోదిబో మంటున్నారు.ప్రస్తుతం దాదాపు అన్ని కూరగాయల ధరలు కిలో 80 రూపాయల వరకు పలుకుతున్నాయి. 15 రోజుల వ్యవధి లోనే ఉల్లిపాయలు, టమాట సహా అన్ని కూరగాయల ధరలు 60 శాతం వరకు పెరిగాయి. డిమాండ్ కు తగ్గట్టు ఉత్పత్తి లేకపోవడంతో ధరలు పెరుగుతున్నట్టుగా తెలుస్తుంది.

**అమాంతం పెరిగిపోయిన కూరగాయల ధరలు**

మే నెల మూడో వారంలో 20 రూపాయలు పలికిన ఉల్లిపాయల ధరలు, కిలో ప్రస్తుతం 50 రూపాయలకు చేరింది. టమాటా ధర కూడా ప్రస్తుతం కిలో 50 రూపాయలకు పైనే పలుకుతుంది. ఇక క్యారెట్, వంకాయలు, బీన్స్, బీరకాయలతో పాటు ఆకుకూరల ధరలు కూడా అమాంతం పెరిగాయి. తెలంగాణ జనాభాకు ప్రతి ఏడాది 38.54 లక్షల టన్నుల కూరగాయలు అవసరమవుతాయి.

## జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

కడప కలెక్టరేట్ మేజర్ న్యూస్: మత సామరస్యానికి ప్రతీక అయిన వైఎస్ఆర్ జిల్లా ప్రజలకు సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు అందాలని, అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ.. జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదివారం ఒక ప్రకటనల ద్వారా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదినం అత్యంత భక్తి, ప్రీతికరమైనదన్నారు. ముస్లిం ఆరాధ్య గ్రంథం దివ్యఖురాన్ ప్రకారం సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి మానవాళిని జాగృత పరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగ దానగుణానికి, త్యాగానికి ప్రతీక అన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని వారు ఆకాంక్షించారు

**శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

బక్రీద్ సందర్భంగా జిల్లా కలెక్టర్ తోపాటు కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి లు, ఎంఎల్ సీలు, ఎమ్మెల్యేలు, జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్, జేసీ గణేష్ కుమార్, కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్ తదితరులు ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు ఆకాశవాణిలో ప్రత్యేక కార్యక్రమం

కడప అర్బన్ మేజర్ న్యూస్: ఈనెల 17వ తేదీ సోమవారం ఆకాశవాణి కడప కేంద్రం 62వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో రేడియోలో ప్రత్యేక కార్యక్రమాలకు రూపకల్పన చేసినట్లు కడప కేంద్రం ప్రోగ్రామ్‌హెడ్ చుండూరి మహేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 9 గంటలకు అనుభవాలు– అపూర్వ కార్యక్రమాల పేరుతో ఎస్. రవికుమార్‌రెడ్డి రచించిన కార్యక్రమం ప్రసారం కానుందన్నారు. ఇందులో వివిధ రంగాల ప్రముఖులతో పరిచయాలు, శ్రోతల మదిని దోచిన పలు అంశాలు ఉంటాయన్నారు. మీడియం వేవ్, ఎఫ్ఎం ద్వారానే కాకుండా శ్రోతలు న్యూస్ ఆన్ ఎయిర్ యాప్ ద్వారా కూడా ఈ కార్యక్రమాలను వినవచ్చని ఆయన తెలిపారు.

# ఎస్.పి.ఓలను నూతన ప్రభుత్వం ఆదుకోవాలి

**సివిల్ అసోసియేషన్ సెక్రటరీ ధర్మచంద్ విజ్ఞప్తి**




మదనపల్లె, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ ఆఫీసర్లను నూతన ప్రభుత్వం ఆదుకోవాలని ఆ సంఘ సివిల్ అసోసియేషన్ సెక్రటరీ ధర్మచంద్ కోరారు.ఆదివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొన్నారు.2020 జనవరిలో స్పెషల్ పోలీస్ ఆఫీసర్ రిక్రూట్మెంట్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 2,156 మంది విధుల్లో చేరడం జరిగిందన్నారు. తాము పోలీసు, ఎక్సైజ్ డిపార్ట్మెంట్ల కింద విధులు నిర్వహించి చెక్ పోస్టుల్లో నాటుసారా,అక్రమమద్యం,గంజాయి,ఇసుక,ఎర్రచందనం తదితర అక్రమ రవాణాను అడ్డుకోవడంలో తాము ఎంతో బాధ్యతగా చేసినట్లు తెలిపారు. కరోనా సమయంలోనూ ప్రాణాలకు తెగించి విధులు పాల్గొన్నామని పేర్కొన్నారు. అయితే 2022 మార్చి తరువాత మమ్మల్ని ఇలాంటి నోటీసు ఇవ్వకుండా పక్కన పెట్టడంతో అప్పటినుంచి మా కుటుంబాలు వీధిన పడ్డాయన్నారు. కొత్త ప్రభుత్వం తమను ఆదుకొని మా ఉద్యోగాలు తిరిగి భర్తీ చేసి విధుల్లో చేరే విధంగా జీవో జారీ చేయాలని వారు కోరారు.తిరిగి తమను విధుల్లోకి తీసుకోకపోతే మా కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మా విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని తమకు న్యాయం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నరసింహా, విజయ్, రమణ, లక్ష్మీపతి, రామాంజనేయులు, రమణప్ప, ఆనంద్, దొరబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిఆర్‌టియు ఆధ్వర్యంలో మంత్రికి వినతి

**పిఆర్‌టియు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ కొండూరు శ్రీనివాసరాజు**



రాయచోటి, మేజర్‌న్యూస్: కేజీబీవీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పీఆర్టీయూ రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కొండూరు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆదివారం నాడు రాయచోటి పట్టణంలోని ఎస్ ఎన్ కాలనీలోనీ మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు విద్యా శాఖలో భారీ మెగా డీఎస్సీపై సంతకం చేసి హామిని నెరవేర్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని మంత్రిని కోరారు.ప్రధానంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేయడంతో పాటు గతంలో టిడిపి ప్రభుత్వంలో ఇచ్చిన విధంగానే రిటైర్మెంట్ రోజునే ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని రకాల బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే 12వ పి.ఆర్.సి అమలయ్యే లోగా మధ్యంతర భృతిని ప్రకటించాలని,117 జీవోను రద్దు చేయాలని, ప్రతి ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చూడాలని, మాతృ భాషలోనే బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అంతేగాక ప్రతి ఉన్నత పాఠశాలలో తెలుగు,ఇంగ్లీషు మీడియంలను కొనసాగించాలని,ప్రతి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులతో పాటు ఒక కంప్యూటర్ ఆపరేటర్ ఉండే విధంగా ఉత్తర్వులు ఇవ్వాలని,ఉపాధ్యాయుల ఆరోగ్య పథకాన్ని(ఈహెచ్ ఎస్)అన్ని రకాల వ్యాధులకు అన్ని రకాల ఆసుపత్రులకు వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దశాబ్దాలుగా ఉపాధ్యాయులు ఎదురుచూస్తున్న ఏకీకృత రూల్స్ ను అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఆర్ టియు ఉపాధ్యాయ సంఘం నేతలతో పాటు కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చదువును అంగడి సరుకుగా మార్చిన ప్రైవేట్ విద్యాసంస్థలు

## అడుగడుగునా నిబంధనలకు నీళ్లు ....పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



బద్వేలు మేజర్ న్యూస్: విద్య వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలు అన్నచందంగా విస్తరించి ప్రభుత్వ విద్యను పక్కకు నెట్టి మునిసిపల్ స్థాయి గ్రామాల నుండి పల్లెల వరకు విస్తరించింది విద్యా బోధన మాట ఎలా ఉన్నా తమ పిల్లలు నాలుగు ఇంగ్లీష్ ముక్కలు మాట్లాడుతూ ఏకరూప దుస్తులు ధరించి ప్రైవేటు విద్యాసంస్థల బస్సుల్లో పట్టణాలకు వెళ్లడం గ్రామీణ స్థాయిలో సైతం సాధారణ అంశంగా మారింది.ఈ పరిస్థితులను అందిపుచ్చుకున్న కార్పొరేట్ విద్యా వ్యాపారులు ఏసీ తరగతి గదులు విద్యార్థులు బడికి వచ్చేందుకు ఏసీ బస్సులు కేరళ టీచర్లతో విద్యాభ్యాసం అంటూ ఊదరగొట్టి విద్యను కార్పొరేట్ వ్యాపారంగా మార్చివేశారు దీంతో ప్రైవేట్ విద్య పాఠశాలలని ఈ టెక్నో పాఠశాలలుగా మారిపోయాయి.

సామాజికంగా కార్పొరేట్ విద్యకు పెరుగుతున్న గిరాకీని స్థానికంగా సైతం సొంతం చేసుకునే బరిలో ఔత్సాహికులైన కొందరు ఎల్కేజీ నుండి పదో తరగతి స్థాయి వరకు మేము కూడా ప్రైవేట్ విద్యను అందిస్తాం అని రంగంలోకి దిగి కోళ్ల ఫారంల వంటి రేకుల షెడ్లు నిర్మించి వాటినే తరగతి గదులుగా మార్చి రంగురంగుల కరపత్రాలు పంచడంతో పాటు స్థానికంగా తమకు ఉన్న పలుకుబడి అప్పటివరకు తాము విద్యారంగంలో చేస్తున్న సేవలు తదితర అంశాలను తల్లిదండ్రుల విద్యార్థులకు వివరించి సంబంధిత పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడంలో విజయం సాధించారు అదృష్టవశాత్తు ఈ క్రమంలో ఎవరైనా తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మంచి మార్కులు సాధిస్తే టౌన్ ఫస్ట్ స్కూల్ ఫస్ట్ మున్సిపాలిటీ ఫస్ట్ వంటి కితాబులు ఇస్తూ సదరు విద్యార్థిని విద్యార్థుల ఫోటోలతో కరపత్రాలు వేయించి అవే తమ రానున్న విద్యా సంవత్సరపు పెట్టుబడిగా ప్రచారం చేసి తరగతి గదులు నింపుకుంటున్నారు అయితే నిబంధనలకు నీళ్లు వదలడంలో స్థానిక కార్పొరేటు పాఠశాలలు ఈ టెక్నో పాఠశాలలు స్థానికేతర కార్పొరేట్ విద్యాసంస్థలు అన్నీ ఒకరికొకరు తీసిపోకుండా విద్యాసంస్థలను నడుపుతున్నారు ఉదాహరణకు ప్రభుత్వ నిబంధనలకు మించి విద్యార్థులను చేర్చుకోవడం హాస్టల్ సౌకర్యం కోసం ప్రభుత్వ పాఠశాలల్లో పేరు నమోదు చేయించి చదువు మేము చెబుతామనే భరోసా ఇస్తూ విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు వల విసురుతున్నారు విద్యార్థిని విద్యార్థుల సృజనాత్మకతను క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన పాఠశాల మైదానం ఎక్కడ కనిపించదు అంతేకాకుండా సదరు కార్పొరేట్ పాఠశాలల్లో పనిచేసే అధ్యాపకులు ఉపాధ్యాయుల విద్య అర్హతలు సైతం అనుమానించదగ్గవే క్లాస్ రూములలో నామమాత్రపు సౌకర్యాలతో విద్యార్థులచే మనోవికాసానికి దూరంగా మొదట ఉండే విధంగా మార్కుల పోటీల్లో మొదట ఉండే విధంగా తీర్చిదిద్ది సదరు ఫలితాలనే తమ విద్యాసంస్థల ఘనతగా చాటుకుంటూ కాసులు దండుకుంటున్నారు అడపదడపా ఇదేమిటని విద్యాశాఖ అధికారులు ప్రశ్నిస్తే నేతలతో చెప్పించడం లేదా లంచాలు ఇచ్చి మచ్చిక చేసుకోవడంలో కార్పొరేట్ వ్యాపారస్తులు ఇప్పటికే నిష్ణాతులు అయ్యారు ప్రైవేటు పాఠశాలల యాజమాన్యులందరూ తమ పాఠశాలలో ముద్రించిన పుస్తకాలనే వాడాలని తాము చెప్పిన చోటే విద్యార్థుల యూనిఫామ్ కొనుగోలు చేయాలని చిల్లర నిబంధనలు కూడా అమలు చేస్తుండడం విడ్డూరం కంటి తుడుపు చర్యలకు స్వస్తి పలికి కఠిన నిబంధనలను ప్రభుత్వం అనుసరిస్తే తప్ప విద్యా వ్యాపారానికి ఇప్పుడప్పుడే తెర పడేటట్లు కనిపించడం లేదు.

## సీనియర్ నాయకుని పరామర్శించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయలు



పుల్లంపేట మేజర్ న్యూస్ పుల్లంపేట మండలం రెడ్డిపల్లి పేట గ్రామస్తులైన బి.సి తెలుగుదేశం సీనియర్ నాయకులు సర్వాపురం సుబ్బన్న ప్రమాదవశాత్తు కాలు దెబ్బ తగిలి విశ్రాంతి తీసుకుంటున్న కారణంగా రైల్వే కోడూరు ఎం.ఎల్.ఎ శ్రీ అరవ శ్రీధర్ గారు, ఎక్స్ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు ఆయనను పరామర్శించి, గ్రామస్తులతో మాట్లాడి ఒక వీధిలో విద్యుత్తు లేని కారణంగా డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తామని, అలాగే స్మశానానికి కూడా ప్రహరీకు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఏదైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, రైల్వే కోడూరు ఎక్స్ మార్కెట్ కమిటీ చైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, వెంకట సుబ్బయ్య యాదవ్, పోలు ప్రేమకుమార్, సర్వాపురం నరసింహులు, సుదర్శన్, జి.వి.టైలర్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొని ఎమ్మెల్యేకి, ఎమ్మెల్సీకి, రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ రూపానంద రెడ్డికి, కృతజ్ఞతలు తెలియజేశారు.

## మర్యాదపూర్వకంగా మంత్రిని కలిసిన ఎమ్మెల్యే, టిడిపి నాయకులు



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం రాష్ట్ర మంత్రి రాంప్రసాద్ రెడ్డిని రైల్వే కోడూర్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ తన సహచరులైన తెలుగుదేశం నాయకులతో కలిసి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఎమ్మెల్యే శ్రీధర్ మాట్లాడుతూ పెద్దాయన ముక్కా రూపానంద రెడ్డి చొరవతో రైల్వే కోడూర్ అభివృద్ధికి చిరునామాగా మారుతుందని ఆయన అడుగుజాడల్లోనే పార్టీ మొత్తం కూడా నడుస్తుందని సేవా భావం ఆయనకు ఉన్నది ఎంత గొప్ప ప్రజలకు తెలుసునని తెలియజేశారు రూపానంద రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని అన్నారు. కార్యక్రమంలో రాజు గుంట సర్పంచ్ గుత్తి నర్సింహ పోలోపల్లి ఎంపీటీసీ శివ చంగల్‌రాయుడు ఎన్ఆర్ఐ బాజీ పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన జయ చంద్రారెడ్డి





ములకలచెరువు, మేజర్ న్యూస్: తంబళ్లపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి ఆదివారం విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి దృశ్యాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చంద్రబాబు నాయుడు నిర్వహించిన సమీక్ష సమావేశంలో జయ చంద్రారెడ్డి పాల్గొన్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఏం జరిగిందో పూర్తిగా నాకు తెలుసని నీవు బాధ పడాల్సిన అవసరం లేదని పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఎదిరించి గట్టి పోటీ ఇవ్వావని తంబళ్లపల్లెలో పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తల సహకారంతో ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం పథకాలు జనాల్లోకి తీసుకువెళ్లడానికి కృషిచేసి ముందుకు దూసుకు వెళ్లాలని జయ చంద్ర రెడ్డిని చంద్రబాబు నాయుడు భుజం తట్టి ప్రోత్సహించాడు.ఈ సందర్భంగా జయ చంద్రారెడ్డి తంబళ్లపల్లె నియోజకవర్గంలో తాను చేసిన కార్యక్రమాలను ఎన్నికల సమయంలో చేసిన ప్రచార కార్యక్రమాలు, పోలింగ్ సరళి వివరాలతో బాటు భవిష్యత్తులో తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాలలో అభివృద్ధి పనులకు తీసుకోవాల్సిన చర్యలపై విశదీకరించారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో గత ఐదేళ్లలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి కుటుంబం చేసిన అవినీతి, అక్రమాలు, మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, పేదల భూముల ఆక్రమణలపై చట్టబద్ధంగా విచారణ చేయించి ప్రజా క్షేత్రంలో వారిని దోషులుగా నిలబెట్టి వారు దోచుకున్న నిరుపేదల భూములను వారికే పంచిపెట్టడానికి కృషి చేయాలని మీకు నేను అండగా ఉంటానని చంద్రబాబు భరోసా ఇచ్చారు. గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల పై వైకాపా మూకలు చేసిన దౌర్జన్యాలు, అక్రమ కేసులు బనయించిన వారికి అండగా నిలబడి భవిష్యత్తులో వారు అన్ని విధాల అభివృద్ధి లోకి రావడానికి కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడే తత్వం ఉన్న ప్రతి కార్యకర్తకు నేనున్నానంటూ భరోసా ఇవ్వాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని ఆ ఎన్నికల్లో తంబళ్లపల్లె నియోజకవర్గం ఆరు మండలాల్లో క్లీన్ స్వీప్ చేయాలని ఉత్తేజపరిచారు. జయ చంద్ర రెడ్డి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూచనలు, సలహాలు తప్పక పాటిస్తానని భవిష్యత్తులో తంబళ్లపల్లె నియోజకవర్గం టిడిపి కంచుకోటగా తయారు చేయడానికి ఇప్పటినుండి క్షేత్రస్థాయి పర్యటనలతో ప్రతి గడపకు వెళ్లి సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చంద్రబాబు నాయుడుకు హామీ ఇచ్చారు. అనంతరం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ తో పాటు రాష్ట్ర మంత్రులను కలిసి వారికి పుష్పగుచ్ఛం ఇచ్చి దృశ్యాలువులతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రులతో వెనుకబడిన తంబళ్లపల్లె నియోజకవర్గ అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందించాలని జయ చంద్రారెడ్డి కోరగా మంత్రులు సానుకూలంగా స్పందించారు. ఆయన వెంట రాజకీయ సలహాదారు మంత్రి గిరిధర్ రెడ్డి, జనార్ధన రావు ఉన్నారు.

### ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన స్టార్ ఫౌండేషన్ ప్రతినిధులు

ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి 6వ సారి అఖండ విజయం సాధించిన నంద్యాల వరదరాజుల రెడ్డిని ఆదివారం కామనూరులోని ఆయన స్వగృహంలో సిరాజుద్దీన్, సెక్రటరీ ఆర్ వి చలపతి, సభ్యులు సమీర్, ఖలీమ్, మునవర్,నాగరాజు, మధులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చేస్తున్న సేవలకు సభ్యులందరికి ఎమ్మెల్యే నరద రాజుల రెడ్డి అభినందించారు. యువకులు సేవ చేయడానికి ముందుకు రావాలని కోరారు. దేశం కోసం ప్రతి ఒక్కరు సేవలు అందించాలని కోరారు.



## ఏపిఎండిసి డైరెక్టర్ పదవికి రాజీనామా



అట్లూరు, మేజర్ న్యూస్: అట్లూరు మండలం వేములూరు గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు ముదమాల బాలముని రెడ్డి ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో ఏపీ ఎండీసీ డైరెక్టర్ పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేశారు రాజీనామా లేఖను ఏపీఎండిసి అధికారులకు అందజేశారు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి పార్టీ ఓటమి చెందడంతో రాజీనామా చేసినట్లు ఆయన తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏపీఎండిసి డైరెక్టర్ పదవిని ఇచ్చిన వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి, కడప వైసిపి పార్లమెంట్ సభ్యుడు వైయస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి, బద్వేల్ శాసనసభ్యులు డాక్టర్ సుధాకు రుణపడి ఉంటానన్నారు తనపై నమ్మకంతో ఇచ్చిన పదవిని బాధ్యతాయుతంగా నిర్వహించానని ఆయన తెలిపారు

# మంత్రి రాంప్రసాద్ రెడ్డికి పురోహిత బ్రాహ్మణ సమాఖ్య ఆహ్వానం



సుండుపల్లి, మేజర్‌న్యూస్ : ఈనెల 23వ తేదీ ఆదివారం విజయవాడ గన్నవరం ఎయిర్‌పోర్ట్ ఎదురుగా ఉన్న భువనేశ్వరి పీఠంలో ఆంధ్రప్రదేశ్ పురోహిత సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు పొదిలి నారాయణమూర్తి, గౌరవ అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాగణపతి చండీ రుద్ర సహిత సుదర్శన హెూమ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని పురోహిత బ్రాహ్మణ సమాఖ్య సంఘ నాయకులు గడియారం బాలసుబ్రమణ్య శర్మ, ఆలూరు అభిషేక్ శర్మ ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమలానంద భారతి మహాస్వామి వారి ఆశీస్సులతో లోకకల్యాణార్థం జరుగుతున్న సదరు హెూమానికి హాజరై స్వామి వారి ఆశీస్సులు పొంది కార్యక్రమాన్ని ఉద్దేశించి సందేశం ఇవ్వవలసినదిగా వారు మంత్రిని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు సంతోష్ శర్మ, మణికంఠ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో నేడు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు



పులివెందుల టౌన్. మేజర్‌న్యూస్: సంస్కృతి సంప్రదాయాలు సమాహారం పులివెందుల పట్టణంలోని స్థానిక శిల్పారామంలో బక్రీద్ పండుగను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం 5.50 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు శ్రీ సూర్య డ్యాన్స్ అకాడమీ, మదనపల్లి మాస్టర్ సూర్య వారి చిన్నారులచే క్లాసికల్, జానపద మరియు వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడునని శిల్పారామం పరిపాలన అధికారి సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే డా.వై.ఎస్.ఆర్ ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ నందు బక్రీద్ పండుగను పురస్కరించుకొని సోమవారం సాయంత్రం 5.50 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కిషోర్ డ్యాన్స్ అకాడమీ, కడప మాస్టర్ కిషోర్ వారి చిన్నారులచే క్లాసికల్, జానపద మరియు వెస్టర్న్ మొదలగు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించబడునని. కావున పుర ప్రజలు అందరూ విరివిగా పాల్గొని సదరు కార్యక్రమాలను విజయవంతం చేయవలసినదిగా ఆయన కోరారు.

# వసతి గృహాలలో మలాథియాన్ పిచికారీ

### సబ్ - యూనిట్ అధికారి సిద్దయ్య



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల అర్బన్ లోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహములో ఆదివారం దోమల నివారణ కొరకు మలాథియాన్ పిచికారీ చేయడమైనది. ఈ సందర్భంగా సబ్ - యూనిట్ అధికారి సిద్ధయ్య మట్లాడుతూ హాస్టల్ సెలవులు పూర్తి చేసుకొని పునః ప్రారంభించడంతో ముందుస్తు జాగ్రత్తగా చర్యలుగా జిల్లా మలేరియా అధికారి శ్రీమతి. మనోరమ ఆదేశాల మేరకు మలాథియాన్ పిచికారీ చేయడమైనదని తెలిపారు. ఈ మలాథియాన్ 6 వారాల నుండి 8 వారాల వరకు దాని యెక్క పని సామర్థ్యం కలిగి ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమములో ఆరోగ్య కార్యకర్త భాస్కర్, వసతి గృహ సంక్షేమ అధికారులు ప్రసాద్, రవీంద్రా పాల్గొన్నారు.

# జీవో 117ను వెంటనే రద్దు చేయాలి

### ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు




పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: ప్రాథమిక పాఠశాలలో నుంచి మూడు, నాలుగు ,ఐదు తరగతులను వేరు చేసి ఉన్నత పాఠశాలలలో విలీనం చేయడానికి వీలు కల్పించిన జీవో 117 ను వెంటనే రద్దు చేసి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .ఈరోజు పోరుమామిళ్లలోని స్థానిక ఏపిటిఎఫ్ కార్యాలయంలో జోనల్ కార్యవర్గ సమావేశం జరిగింది . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేసిన జీవో 117 వల్ల ప్రభుత్వ విద్యారంగం మొత్తం అస్తవ్యస్తంగా, గందరగోళంగా తయారయిందన్నారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విదంగా జీవో 117 ను వెంటనే రద్దు చేసి ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలన్నారు .ఉన్నత పాఠశాలలలో ఆంగ్ల మాధ్యమంతో పాటు తెలుగు మాధ్యమాన్ని కూడా సమాంతరంగా కొనసాగించాలన్నారు. సీబీఎస్ఈ సిలబస్, ఐబి సిలబస్‌లను ఉపసంహరించుకోవాలన్నారు. ప్రతి ఉన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుని పోస్టులను మంజూరు చేయాలన్నారు .ప్రతి ప్రాథమిక పాఠశాలకు కనీసం ఇద్దరు ఉపాధ్యాయులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరం లేని అనేక రకాల యాప్‌లను రద్దుచేసి ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేయాలన్నారు . ముఖ్యమంత్రి ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి ఉపాధ్యాయ,విధ్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఖాదర్ భాషా ,శ్రీనివాస్ రెడ్డి ,రాష్ట్ర కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, గురవయ్య భాస్కర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బాలజ్యోజి,అబ్దుల్ సత్తార్ జిల్లా కార్యదర్సులు రాంభూపాల్ రెడ్డి, సీకే శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు రామ్మోహన్ రెడ్డి, ఆదిశేషారెడ్డిలతో పాటు పోరుమామిళ్ళ, కలసపాడు, కాశినాయన, బి కోడూరు, బి.మఠం మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తాం

### టిడిపి మండల నాయకుడు శ్రీధర్ రెడ్డి



వీరబల్లి, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వ పాలనలో ఎలాంటి అభివృద్ధి లేక, యువత కు ఉద్యోగాలు లేక ఎంతో విసిగి వేసారి బాబు వస్తే తమ కష్టాలు తీరుతాయని ఎంతో నమ్మకంగా అద్భుతమైన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రస్తుత ప్రభుత్వంలో అభివృద్ధి అంటే ఏమి టో చేసి చూపిస్తామని మండల టిడిపి నాయకులు తాటిగుట్ల శ్రీధర్ రెడ్డి తెలి పారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అలాగే మంత్రి రాంప్రసాద్ రెడ్డి, సుగువాసి బాలసుబ్రమణ్యం, సుగవసి ప్రసాద్ బాబు లు మనకు అతి చేరువులో అనగా రాయిచోటిలో ఉండడం మనకు అదృష్టం అన్నారు. వీరు అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించుటకు కృషి చేస్తారన్నారు. అలాగే మన మండల ప్రజలకు వీరి సహాయ సహకారాలతో సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లి వారి సలహాలు, చూచనలతో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. జగన్ ప్రభుత్వ హయాంలో యువత ఉద్యోగ కల్పన లేక కేవలం ఇంటికే పరిమితమై, ఉపాధిని కోల్పో యారని తెలిపారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినప్పుడే రాష్ట్రం బాగుపడుతుందని తద్వారా దేశం కూడా బాగుపడుతుందని తెలిపారు జగన్ రెడ్డి కేవలం బటన్ నొక్కేందుకే తమ సమయాన్ని కేటాయించాడని తెలిపారు. గడిచిన 5 సంవత్సరాలలో యువత నిర్వీర్యం అయిందని తమ ప్రభుత్వంలో అభివృద్ధి అంటే యువతకు ఉద్యోగాలు కల్పించడం మాత్రమే కాకుండా వారు ఆర్థిక పరిస్థితిని కూడా మెరుగుపరిచే దిశగా ప్రణాళికలు సిద్ధం చేస్తారన్నారు. ముఖ్యంగా మండలంలోని నీటి సమస్యను అధిగమించేందుకు శాశ్వత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామని అలాగే చదువుకొని ఉద్యోగాలు రాక నిస్తేజంగా ఉన్న యువతకు ప్రైవేట్ కంపెనీలలో వారి చదువుకు తగ్గట్లు ఉద్యోగ కల్పనలో అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. తాను ఎప్పుడు మండల కేంద్రంలోని తన నివాసంలో ప్రజలకు అందుబాటులో ఉంటానని ఎవరికి ఏం అవసరం వచ్చినా ఏ సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకొస్తే తప్పనిసరిగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

# ప్రభుత్వ అనుమతి లేని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలి : ఏబీవీపీ



పోరుమామిళ్ల, మేజర్‌న్యూస్: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతి లేని పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలన్నారు. పాఠశాలల్లో పాఠ్య పుస్తకాలను వేలాది రూపాయలకు అమ్ముతూ తల్లిదండ్రులను, విద్యార్థులను మానసిక ఒత్తిడి గురి చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టే విధంగా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు, సౌకర్యాలు కల్పించి పూర్తి స్థాయిలో మెరుగుపరచాలని తెలిపారు. అదేవిధంగా కొత్త ప్రభుత్వం ప్రకటించిన "డీఎస్సీ"ని ఏబీవీపీ స్వాగతిస్తుందని, సాధ్యమైనంత తొందరలో డీఎస్సీ నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుంది

### స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన చేస్తాం
### మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా స్పష్టం



మదనపల్లె, మేజర్‌న్యూస్: ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందని,టిడిపి,జనసేన,బిజెపి నాయకులు,కార్యకర్తలతో సమన్వయం చేసుకొని నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసుకొందామని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రకటించారు.చంద్రబాబు నాయుడు నాలుగవ సారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినందున సీనియర్ నాయకులు గంగారపు రామ్మూర్తి నాయుడు,మార్పూరి రంగస్వామి,మార్పూరి చిన్నిల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక ఎన్టిఆర్ సర్కిల్ నందు స్వర్గీయ నందమూరి తారక రామారవు విగ్రహనికి పాలాభిషేకంతో పాటు ఘనంగా వేడుకలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యేకి పెద్దఎత్తున బాణా సంచా కాల్చి,బళ్లారి డ్రమ్స్ తో అపూర్వ స్వాగతం పలికారు.ఇందులో భాగంగా ఎన్టిఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతోపాటు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రికి, డిప్యూటీ సియంకు, రాష్ట్ర మంత్రులకు శుభాకాంక్షలు తెలిపి కార్యకర్తలకు,పార్టీ శ్రేణులకు కేకు, మిఠాయిలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కరానికి అత్యంత ప్రాధాన్యతనిస్తామని వెల్లడించారు.గత ఐదేళ్ల అరాచక పాలనకు ప్రజలే ఓటుతో బుద్ధిచెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ఎన్డిఏ కూటమి ప్రభుత్వ పాలన ప్రజలకు ఆదర్శంగా సాగుతుందన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందని ఎవరికి దీనిపై ఆందోళన అవసరం లేదన్నారు. అలాగే ఎన్టిఆర్ భరోసా పింఛన్లు నాలుగు వేలకు పెంచడం జరిగిందని సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికి అందుతాయని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.జె.వెంకటేష్, నాదెళ్ల విద్యాసాగర్, మోడెం సిద్ధప్ప, బొమ్మిశెట్టి పురుషోత్తం,యర్రబల్లి వెంకటరమణా రెడ్డి, రామకృష్ణ ఆచారి, కౌన్సిలర్ మార్పూరి నాగార్జున బాబు (గాంధీ),డ్యాన్స్ రెడ్డెప్ప, కంచర్ల మల్లికార్జున నాయుడు,బీదం గురునాథ్ యాదవ్,రామిశెట్టి నీలకంఠ, జీవి నాయుడు, మాకినేని చంద్రశేఖర్, నవీన్ చౌదరి, కత్తి లక్ష్మన్న, ఒంటికొండ వెంకటేష్, బాలమాలి శేఖర్, సర్పంచ్ ప్రభాకర్, ప్రతాప్, కలర్ ఫ్యాక్టరీ సుధాకర్ రెడ్డి, జేసీబీ మధు, మంగళ ప్రభాకర్, మాజీ కౌన్సిలర్లు పులి మహాలక్ష్మీ, రాధమ్మ, సాకే లక్ష్మీదేవి, విజయమ్మ, నందిని, దయ్యాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# నుమతులు లేకుండా విద్యుత్ స్తంభాలను మార్చేశారు

## దౌర్జన్య కారులపై పోలీసులకు ఫిర్యాదు చేసిన విద్యుత్ శాఖ అధికారులు



రాయచోటి, మేజర్ న్యూస్: విద్యుత్ శాఖ అధికారుల అనుమతులను తుంగలో తొక్కి ఎటువంటి సమాచారం లేకుండా విద్యుత్తు లైను ఎల్ పి తీసుకోకుండా వారే స్వయంగా ఫీజులు తొలగించి దౌర్జన్యంగా విద్యుత్ స్తంభాలను ఒక చోట నుండి మరొక చోటికి మార్చిన సంఘటన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి మండల పరిధిలోని శిబ్యాల గ్రామం పోలురెడ్డిగారి పల్లెలో చోటుచేసుకుంది. దీనిపై విద్యుత్ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళితే రాయచోటి మండలం సిబ్యాల గ్రామం పోలు రెడ్డి గారి పల్లికి చెందిన కలకడ సిద్ధారెడ్డి నెలరోజుల క్రితం తన పొలం వద్ద విద్యుత్ శాఖ అధికారుల అనుమతులు మేరకు పంటల సాగు కోసం వ్యవసాయ మోటార్ కు అవసరమైన విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసుకొని ట్రాన్స్ఫార్మర్ బిగించుకున్నారు.అయితే గ్రామ సమస్యల కారణంగా అదే గ్రామానికి చెందిన యర్రపురెడ్డి మనోహర్ రెడ్డి,ఆయన కుమారుడు భరత్ రెడ్డి,బ్రహ్మానంద రెడ్డి,పోల్ రెడ్డి శంకర్ రెడ్డి,ఆయన కుమారుడు, వెంకటరామిరెడ్డి ఆయన కుమారుడు,రామ్మోహన్ రెడ్డి లు మరి కొంతమంది కలిసి దౌర్జన్యంగా కలకడ సిద్ధారెడ్డి పొలంలో ఉన్న విద్యుత్ స్తంభాలను యంత్రాల ద్వారా తొలగించి వారి పొలంలో నాటుకున్నారు. సాధారణంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యుత్ స్తంభాలను ఒకచోటి నుండి మరో చోటికి మార్చాలంటే స్థల మార్పిడి కోసం విద్యుత్ శాఖ అధికారులకు రుసుము చెల్లించి వారి అనుమతులు మేరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేసి విద్యుత్ లైన్ మెన్ లు అందుబాటులో ఉండి వారి సమక్షంలో విద్యుత్ లైన్లు మార్చాల్సి ఉంది. అయితే వారు ఇక్కడ అలాంటి నిబంధనలు ఏవి పాటించకుండా దౌర్జన్యంగా జెసిపి ని తీసుకొచ్చి విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వకుండా వాళ్లే విద్యుత్ సరఫరాకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్ వద్ద ఫీజులు తొలగించి విద్యుత్ స్తంభాలను కలకడ సిద్ధారెడ్డి వ్యవసాయ బోరుకు ఏర్పాటుచేసిన విద్యుత్ సరఫరా స్తంభాలను అక్కడనుండి దౌర్జన్యంగా తొలగించి యర్రపురెడ్డి మనోహర్ రెడ్డి సంబంధించిన భూమిలో నాటుకున్నారు.అయితే విద్యుత్ శాఖ అధికారులు ఎటువంటి ఎల్సి తీసుకోకుండా వాళ్లే ఫీజులు తొలగించి విద్యుత్ స్తంభాలను మార్చే సమయంలో ఏదైనా విద్యుత్ ప్రమాదం జరిగి ఉంటే సంబంధిత లైన్ మెన్ తో పాటు విద్యుత్ శాఖ ఏఈల ఉద్యోగాలకు ముప్పు ఏర్పడే పరిస్థితులు ఉండేవి. విద్యుత్ శాఖ అధికారుల సమాచారం గానీ విద్యుత్తు కాంట్రాక్టర్లకు గాని ఎటువంటి సమాచారం లేకుండా వారే దౌర్జన్యంగా విద్యుత్ స్తంభాలు మార్చిన సంఘటనపై సమాచారం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇలాంటి దౌర్జన్యకర కార్యక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు కోరుతున్నారు.

## హాస్టల్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు ప్రదానము



బద్వేలు మేజర్న్యూస్: ఆదివారం, బద్వేలు పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహంలో 2023 -2024 విద్యా సంవత్సరం 10వ తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన 11 మంది విద్యార్థులకు దాతల ద్వారా ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల నగదు బహుమతి, మహనీయుల ఫోటో జ్ఞాపిక, పెన్నుల ప్యాకెట్టు,ప్రశంసాపత్రము పూలే ఆశయ సాధన సమితి చైర్మన్ బద్వేల్ గురుమూర్తి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా గోపవరం మండల విద్యాశాఖ అధికారి యన్.చెన్నయ్య, యోగివేమన యూనివర్సిటీ పాలక మండలి సభ్యులు కొండపల్లి చిన్న సుబ్బారావు,మునిసిపల్ వైస్ ఛేర్మెన్ యర్రగొల్ల గోపాలస్వామి, శ్రీరామ ఛారిటబుల్ ట్రస్ట్ ఛేర్మెన్ శ్రీరామరాజు హాజరై విద్యార్థులకు బహుమతులు అందచేశారు.ఈ సందర్భంగా గురుమూర్తి మాట్లాడుతూ బి.సి వసతి గృహాలలో ఉంటున్న పేద,బడుగు,బలహీనవర్గాల విద్యార్థులను ప్రోత్సహించుటలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, భక్తి, శ్రద్ధలతో,ఇష్టముతో, కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు ఎదగాలని, పూలే, అంబేద్కర్, అబ్దుల్ కలాం లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని వారి జీవిత చరిత్రలు చదవి ఆచరించి ఉన్నత పొందాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని బి.సి హాస్టల్లలో విద్యార్థుల సంఖ్య పెరగడానికి వారికి, వసతి సౌకర్యాలు మెరుగుపరచడానికి జిల్లా అధికారులు, హాస్టళ్ల సిబ్బంది కృషి చేయాలని,జిల్లాలో అరకొర వసతులతో అద్దె భవనాలలో వున్న బి.సి వసతి గృహాలకు పక్కాభవనాల నిర్మాణము,శిధిలావస్థలో వున్న భవనాలకు మరమ్మత్తులు వెంటనే చేపట్టాలని మరియు హాస్టళ్లలో ఖాళీగా ఉన్న సిబ్బంది వెంటనే నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం యం.ఈ.ఒ చెన్నయ్య, హాస్టల్ వెల్ఫేర్ అధికారి యన్.ప్రసాద్, కమాటి వి.జగదీశం కు దుశ్శాలువాతో సన్మానించడమైనది.ఈ కార్యక్రమంలో బి.సి ఉద్యోగుల సంఘం నాయకులు సుబ్బరాయుడు,బి.సి సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యు.వి రమణయాదవ్,ఆర్యవైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.వి. సుబ్బారావు,బద్వేలు పట్టణ అభివృద్ధి కమిటీ కన్వీనర్ నానబాల వెంకటేశ్వర్లు, ఆవాజ్ కమిటీ బద్వేలు పట్టణ అధ్యక్షులు యస్.ఎ సత్తార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్వర్ బాష బి.సి విద్యార్థి సంఘం నాయకులు వంగిమల్ల రీతేష్ కుమార్, బి.సి సంఘం నాయకులు బాలయ్య,హాస్టల్ వెల్ఫేర్ అధికారులు యన్.ప్రసాద్, సుభాష్చంద్ర,హరికృష్ణ,హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన జె.కొత్తపల్లె టిడిపి నాయకులు



కమలాపురం మేజర్న్యూస్. కమలాపురం మండలం పరిధిలోని జె.కొత్తపల్లెకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు గణపతి,మాజీ ఎంపిటిసి మల్లారెడ్డి, బాబా ఫక్రుద్దీన్, రఘు, రాము తదితరులు ఆదివారం రోజున ఎమ్మెల్యే కృష్ణ చైతన్య రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి గ్రామం నందు తెలుగుదేశానికి మెజారిటీ తెప్పించినందునకు ఆ గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ విజయానకి సహకరించన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు అని ఆయన అన్నారు. ఎల్లవేళలా ప్రజల సమస్యలు తీర్చుటకు అందుబాటులో ఉంటానని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రతి ఒక్కరికి సహకరించి తమ వంతు కృషి చేస్తానని అయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన అన్న క్యాంటీన్, వృద్ధాప్య ఫించన్, 18 ఏండ్లు దాటిన మహిళలకు ఫించన్ త్వరలో ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. అంతేకాకుండా అన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవి రెడ్డిని సన్మానించిన రూట నాయకులు



కడప సిటి మేజర్న్యూస్: నూతనంగా ఎన్నికైన కడప నియోజకవర్గ ఎమ్మెల్యే రెడ్డప్ప గారి మాధవి రెడ్డిని , టిడిపి జిల్లా అధ్యక్షుడు ఆర్ శ్రీనివాసులు రెడ్డిని రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ , రాష్ట్ర సమన్వయకర్త ముహమ్మద్ అయ్యూబ్, రాష్ట్ర డైరీ కమిటీ చైర్మన్ హాజీ అబ్దుల్ హకీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జాకీర్ హుస్సేన్ , టిడిపి మైనారిటీ నాయకులు ఇఫ్తికార్ జమాల్ లు ఘనంగా సత్కరించారు.ఉర్దూ పాఠశాలల, కళాశాలల, విశ్వవిద్యాలయాల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు.

## కురుడుమలై గణేషుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : కర్ణాటక రాష్ట్రం కురుడుమలైలో వెలసిన గణేషుడిని ఆదివారం మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా దర్శించుకుని తన మొక్కులు చెల్లించుకున్నారు.ఇందులో భాగంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు స్వామి వారి దర్శన భాగ్యం కల్పించి,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి ముందు కురుడుమలై వినాయకుడిని దర్శించుకుని ఆయన ఆశీస్సులను తీసుకోవడం జరిగిందన్నారు.ఆ భగవంతుడి ఆశీస్సులు,ప్రజల దీవెనలతో ఎమ్మెల్యేగా సాధించడం ఆనందంగా ఉందన్నారు. కురుడుమలై గణేషుడు ఎంతో మహత్యం కలవాడన్నారు. తాను స్వామివారిని తరచూ దర్శించుకోవడం ఆనవాయితీ అన్నారు. ఎమ్మెల్యే షాజహాన్ బాషాతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు స్వామివారిని దర్శించుకున్నారు.

## పార్టీలకతీతంగా పనిచేశా : ఎంపీ మిథున్ రెడ్డి



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ : తాను రాజంపేట పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సందర్భంలో పార్టీలకు అతీతంగా పనిచేశానని, అదేవిధంగా ప్రభుత్వం లేకున్నా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో రాజంపేట ఎమ్మెల్యే అమర్నాథరెడ్డి అధ్యక్షతన ప్రత్యేక విలేకరుల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై రైల్వే కోడూరు నియోజకవర్గ ప్రజలు చూపించిన అభిమానం మరువనని ముఖ్యంగా తన గెలుపునకు సహరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని మిథున్ రెడ్డి అన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వం లేకున్నా వైసిపి కార్యకర్తలు ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగాలని అదేవిధంగా కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. జిల్లా అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథరెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త గుండె నిబ్బరంతో పార్టీకి సేవలు అందించాలని ఆత్మస్థైర్యంతో పార్టీకి పనిచేయాలని అన్నారు. గెలుపు ఓటములను సర్వసాధారణంగా తీసుకొని కక్ష సాధింపులు మాని, అభివృద్ధి సాధించాలని ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు పంజం సుకుమార్ రెడ్డి రామిరెడ్డి ధ్వజారెడ్డి, చెవ్వు శ్రీనివాస్ రెడ్డితో పాటు సర్పంచులు దార్ల చంద్రశేఖర్, ఆనాల చెంగల్రెడ్డి, యజ్ఞం చంద్రశేఖర్, నాయిని హరికృష్ణా రెడ్డి, అన్వర్ భాష కోడూరు మస్తాన్, షఫీ వైయస్ కరిముల్లా, మజీద్, యామల రాజా, కొప్పల శంకరయ్య, దొంతి రెడ్డి రాజారెడ్డి, కృష్ణారెడ్డి వినోద్, నాగరాజా, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఫాదర్స్ డే శుభాకాంక్షలు

### బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, అడ్వకేట్ పుష్పరాజు



కమలాపురం, మేజర్న్యూస్ : కమలాపురం పట్టణంలోని అడ్వకేటు పుష్ప రాజు ఫాదర్స్ డే గురించి వివరిస్తూ మనము తినే తిండి కట్టుకునే బట్ట చదివే చదువు తన వల్లే వచ్చాయని ఒక్కరోజు కూడా భావించని ప్రత్యక్ష దైవమే నాన్నఅని పేర్కొన్నారు. గుణం చూసి గౌరవించే రోజులు మన తాతల కాలంలోనే పోయాయి ఇప్పుడంతా ధనం చూసి మాత్రమే గుర్తింపు గౌరవం వస్తుం ది అందరం బాగుండాలి అందులో మీరు మీ కుటుంబసభ్యులు మరీ బాగుండాలి. మనకు కావలసిన దానికోసం మనం పోరాటం చేయలేకపోతే మనం కోల్పోయిన దాని గురించి బాధ పడాల్సిన అవసరం లేదు. సాధారణంగా మానవులు అలంకారంగా ఆభరణాలను ధరిస్తారు. కానీ లోకం లో ఉత్తములైన వారు ఓర్పును భూషణంగా ధరిస్తారు. ఒక మనిషిని అనేక రెట్లు పెంచగలిగేది అతను చేసే పనులే.

# తిరుమల పాదయాత్ర వెళ్లిన పుట్ట సుధాకర్ యాదవ్ అభిమానులు

## ఘన స్వాగతం పలికిన తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు





సిద్ధవటం మేజర్ న్యూస్ కడప చెన్నై రహదారి నేషనల్ హైవేపై తిరుమలకు కాలి నడకన వెళ్తున్న మైదుకూరు శాసనసభ్యులు సుధాకర్ యాదవ్ అనుచరులు, భీమయ్యయాదవ్, కిషోర్, సుబ్బరాయుడు, యాదవ్ మరి కొంతమంది ఆదివారం, భాకరాపేట మీదుగా వెళ్తుండగా వారికి స్థానిక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మండల అధ్యక్షులు మోహన్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీనివాసులు నాయుడు మాజీ జెడ్పిటిసి సభ్యులు చలమయ్య యాదవ్ ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ ప్రతినిధి లక్ష్మీనారాయణ పెద్దపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు ఉప సర్పంచ్ ప్రతినిధి నరసింహారెడ్డి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కృష్ణ యాదవ్, గాలి సుబ్బయ్య వారికి ఘనంగా శాలవులతో సత్కరించి గజ మాలలు వేశారు ఈ సందర్భంగా శ్రీనివాసులు నాయుడు మాట్లాడుతూ పుట్ట సుధాకర్ యాదవ్ ఎమ్మెల్యే గెలుపొందాక వారి అభిమానులు పాదయాత్రగా తిరుమల కు వెళ్లడం చాలా సంతోషకరమని మంచితనానికి మారుపేరుగా ఉన్న ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్ భవిష్యత్తులో మరెన్నో పదవులు అలంకరించాలని అన్నారు రాష్ట్రంలో ఉన్న ప్రజలు వైసిపి ప్రభుత్వం పై వ్యతిరేకత రావడం వైసిపి నాయకులు చేసిన అరాచకాలు దౌర్జన్యాలు మితిమీరిపోయి ప్రజలకు విరక్తి వచ్చే విధంగా రెచ్చగొట్టే ప్రసంగాలు దుర్భాషలాటలు ఇవన్నీ కూడా వైసీపీ ప్రభుత్వానికి శాపంగా మారాయని ఇకనైనా మీరు బుద్ధి తెచ్చుకొని ప్రజా తీర్పు శిరసా వహించాలని ఆయన అన్నారు రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో ముందు చూపు గల వ్యక్తి చంద్రబాబు నాయుడు అని రాష్ట్రం అభివృద్ధి బాట పట్టడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి చూసి వైసిపి నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ సీనియర్ నాయకులు రామచంద్ర నాయుడు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఎర్రనాగీ శ్రీనివాస నాయుడు, సిద్దయ్య నాయుడు, వంకర సుబ్బయ్య నాయుడు, సుబ్బయ్య,వెంకట్రామయ్య, నాగేంద్ర నాయుడు, చంద్ర, నరేష్, భాకరాపేట యూత్ తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# మంత్రిని కలిసిన ప్రసాద్ బాబు



రాయచోటి, మేజర్న్యూస్: రాష్ట్ర రవాణా, సమాచార, యువజన సర్వీసుల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాదరెడ్డిని రాష్ట్ర టిడిపి కార్యనిర్వా హక కార్యదర్శి, టిటిడి మాజీ పాలకమండలి సభ్యులు, రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు ఆదివారం నాడు మంత్రి కార్యాలయంలో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నియోజకవర్గ అభివృద్ధితో పాటు, అన్నమయ్య జిల్లా అభివృద్ధికి పాటుపడేలా కృషి చేద్దామని మంత్రికి ఆయన విన్నవించారు. రాంప్రసాద్ రెడ్డి మంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టి మొట్ట మొదటి సారిగా రాయచోటికి విచ్చేసిన సందర్భంగా ఆయన సంజీవనగర్ కాలనీలో మంత్రి ఇంటికి వెళ్లి పూల బొకే ఇచ్చి సన్మానించారు. అనంతరం ఇరువురు ఏకాంతంగా పలు విషయాలపై చర్చించారు. గత ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై చోటు చేసుకున్న పరిణామాలపై వారు సుదీర్ఘంగా చర్చించారు. కార్యకర్తలకు అండగా నిలిచేందుకు సూచనలు చేసుకున్నారు. అదేవిధంగా అన్నమయ్య జిల్లా అభివృద్ధిపై పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి, అందుకు తగు కార్యాచరణ ప్రణాళికలను రూపొందించుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ. పలువురు ఎమ్మెల్యేలు







రాయచోటి, మేజర్న్యూస్: ఆదివారం రవాణా క్రీడా యువజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని ఆయన నివాసంలో అన్నమయ్య జిల్లా ఎస్పీ కృష్ణారావు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రిగా ఎన్నికైనందుకు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని శాలువాతో సన్మానించి బొకే అందజేశారు.

**మంత్రిని కలిసిన పీలేరు ఎమ్మెల్యే**

పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఆదివారం రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కలిశారు. కలికిరిలో ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేగా ఎన్నికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేసి పలు విషయాలపై చర్చించారు. అనంతరం రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి వర్యులుగా ఎన్నికైన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

**మంత్రిని కలిసిన పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే మాధవి రెడ్డి**

ఆదివారం సాయంత్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, క్రీడా,యువజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని. కడప టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, ఆయన సతీమణి మాధవి రెడ్డి కడప ఎమ్మెల్యేగా ఎన్నికైనందున మర్యాద పూర్వకంగా కలిసి శాలవాతో సన్మానించి, పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డిలు రాష్ట్ర రవాణా క్రీడా యువజన శాఖ మంత్రిగా ఎన్నికైనందుకు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డిని శాలువాతో సన్మానించి హార్థిక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నేతలు



చింతకొమ్మదిన్నె, మేజర్ న్యూస్ : కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డికి టిడిపి నేతలు శుభాకాంక్షలు తెలిపారు కడప నగరపాలక పరిధిలోని 16 వ డివిజన్ ఇన్చార్జి శివ శంకర్, రామునాయక్, వెంకటసుబ్బయ్య, ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు పుష్పగుచ్ఛాలిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి కార్యకర్త ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కమలాపురం నియోజకవర్గన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు తమ వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో 16వ డివిజన్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన రహదారులతోనే అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి

ప్రాంతాలకు బస్సు సౌకర్యం పారిశ్రామికంగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుంది. ఇప్పటికే రాయచోటి, లక్కిరెడ్డిపల్లె, వేంపల్లి వరకు జాతీయ రహదారి నిర్మాణం పనులు నిర్వహిస్తున్నారు. వేంపల్లి నుండి యర్రగుంట్ల, ప్రొద్దుటూరు,రాజుపాళెం పుణ్యక్షేత్రమైన వెల్లాల మీదుగా చాగలమర్రి వరకు 78 కిలోమీటర్ల మేర జాతీయ రహదారిని ప్రతిపాదించారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఈ జాతీయ రహదారి నిర్మాణానికి కావలసిన సదుపాయలకు సహకారం అందిస్తే ఈ ప్రాంత ప్రజలు అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది. ఈ రహదారి నిర్మాణం వల్ల కర్నూల్ మీదుగా తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు రాయచోటి నుంచి కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు నగరాలకు అనుసంధానంగా ఉంటుంది.


గత 17 సంవత్సరాల నుంచి దిగ్విజంగా నడుపబడుతన్న

**సూర్య** దినపత్రికకు విలేకరులు కావలెను

కడప జిల్లా - కలెక్టరేట్, ఎర్రముక్కపల్లి, రిమ్స్, అగ్రికల్చర్, కడప క్రైం, దువ్వూరు, ప్రొద్దుటూరు రూరల్, ప్రొద్దుటూరు క్రైం, ఖాజీపేట మైలవరం, పెద్దముడియం, జమ్మలమడుగు టౌన్, పులివెందుల రూరల్, సింహాద్రిపురం, తొండూరు, లింగాల, వేముల, చక్రాయపేట, వీరపునాయునిపల్లె, వల్లూరు.

అన్నమయ్య జిల్లా - తంబళ్ళపల్లి - పిటిఎం, మదనపల్లె క్రైం, రాజంపేట, పెనగలూరు. గాలివీడు

సంప్రదించాల్సిన నెంబర్లు :

9177345622, 9491490468

# రామాపురంలో నేడు ద్రౌపతి మాత కళ్యాణోత్సవం

రామాపురం మేజర్ న్యూస్: మండల కేంద్రమైన రామాపురంలో నిర్వహిస్తున్న మహాభారత యజ్ఞంలో భాగంగా నేడు ద్రౌపదీమాత కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు మహాభారత కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ద్రౌపదీమాత తరపున కొందరు దాతలు పాండవుల తరపున కొందరు దాతలు పాల్గొని కళ్యాణము నిర్వహిస్తున్నట్లు మహాభారత కమిటీ సభ్యులు తెలిపారు అందువలన మండలంలోని ప్రజలు పెద్ద ఎత్తున ద్రౌపతి మాత కళ్యాణోత్సవానికి హాజరై కళ్యాణ ఉత్సవాన్ని తిలకించి ఆ ద్రౌపతి మాత కృపా కటాక్షాలు పొందగోరాలని కమిటీ తెలిపింది ప్రతిరోజు మాదిరే నేడు కూడా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని వారు తెలిపారు.

# మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం

## హెచ్.డి.ఎఫ్.సీ బీఎం జయశంకర్




మదనపల్లె,మేజర్ న్యూస్ : మొక్కలు నాటి తద్వారా పర్యావరణాన్ని కాపాడుదామని హెచ్.డి.ఎఫ్.సీ బ్యాంకు బీఎం జయశంకర్ పిలుపు నిచ్చారు. ఆదివారం గో గ్రీన్ కార్యక్రమంలో భాగంగా బ్యాంకు సిబ్బందితో కలిసి ఆయన మొక్కలు నాటారు.ఈ సందర్భంగా జయశంకర్ వృక్షో రక్షిత రక్షితః అనే సూక్తిని స్ఫూర్తిగా తీసుకొని హెచ్.డి.ఎఫ్.సీ మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. ప్రస్తుతం వాహనాల సంఖ్య విపరీతంగా పెరగడం, వృక్షాల సంఖ్య గణనీయంగా తగ్గిపోవడంతో వాతావరణ కాలుష్యం అమాంతం పెరిగిపోయిందన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది మల్లికార్జున, నరేష్, బి.భాస్కర్, జగన్, భరత్, శ్రీకాంత్, హేమంత్, బాలాజీ, ఉదయ్, ప్రశాంత్,గణేష్ పాల్గొన్నారు.

# కలసపాడులో టిడిపి మండల ఇన్చార్జి ఇంటిలో చోరీ



కలసపాడు. మేజర్ న్యూస్. మండల కేంద్రమైన కలసపాడు లోని స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గోపవరం వెంకట్రామిరెడ్డి ఇంటిలో దొంగ తనం జరిగింది. వివరాల్లోకి వెళ్తే మండల తెదేపా ఇన్చార్జి గోపవరం వెంకట్రాంరెడ్డి తిరుమలకు దైవ దర్శనానికి వెళ్లి శనివారం సాయంత్రం ఇంటికి వెళ్లి చూడగా ఇంటిలో దొంగతనం జరిగినట్లు తెలిపారు. ఇంటిలో 8 తులాలు బంగారం పోయినట్లు బాధితులు తెలిపారు దానికి కలసపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ బద్వేల్ నియోజకవర్గ ముస్లిం సోదరులకు బద్వేల్ శాసన సభ్యురాలు డాక్టర్ దాసరి సుధా, స్థానిక ఎమ్మెల్సీ డిసి గోవిం దరెడ్డి బక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగను భక్తిశ్రద్ధ లతో, సుఖ శాంతులతో ప్రతి ముస్లిం సోదరుడు జరుపుకోవాలని వారు తెలియ జేశారు.

# విద్య ద్వారానే సమాజంలో మార్పు

## కార్డ్ డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు




పోరుమామిళ్ల మేజర్ న్యూస్ నేటి సమాజంలో ప్రజా జీవనంలో సమాజ రూపురేఖలు మారాలంటే విద్యతోనే సాధ్యమవుతుందని కార్డ్ సంస్థ పల్నాడు డిప్యూటీ డైరెక్టర్ సుబ్బారావు ,ప్రకాశం జిల్లా కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ ఎం నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం పోరుమామిళ్ల పట్టణంలోని విజయం కోచింగ్ సెంటర్ మీటింగ్ హాల్ నందు జరిగిన సమావేశంలో బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లు పాల్గొన్న ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా హాజరైన నాగేశ్వరరావు మాట్లాడుతూ నాలుగు ఐదు తరగతులు చదువుతున్న4వి5 తరగతుల పిల్లలను గ్రూపులుగా చేసి గ్రూపుల ద్వారా వారిని చైతన్యపరిచి విద్య ద్వారా అభివృద్ధి చెందేందుకు ప్రత్యేక ప్రణాళికతో చేపట్టిన కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు. కడప జిల్లాలో బాలబాట ద్వారా గతంలో చేపట్టిన కార్యక్రమాలు ఉపయోగకరంగా ఉన్నాయని ఈ ప్రాంత ప్రజలు కార్డ్స్ సమస్త వ్యవస్థాపకులు కీర్తిశేషులు డాక్టర్ రంజాన్ బాబు రాష్ట్రవ్యాప్తంగా నిరుపేదలైన విద్యార్థుల కోసం ఎంతో కృషి చేశారని ఆయన లేని లోటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే దళితులకు ఎంతో వెనుక బాటుకు గురైందని పలువురు పేర్కొన్నారు ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా దళితుల కోసం అహర్నిశలు కష్టపడిన మహోన్నత వ్యక్తి రంజన్ బాబు సేవలు మళ్లీ మా ప్రాంతంలో కొనసాగించాలని కోరారు ఈ సందర్భంగా రంజాన్ బాబు ఆత్మకు శాంతి చేకూరాలని 10 నిమిషాల పాటు మౌనవృతం చేపట్టారు ఈ కార్యక్రమంలో బాలబాట కోఆర్డినేటర్లు గుడిమ గురయ్యా కలస పాడు పోరుమామిళ్ల మండలాల బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

# రాచమల్లు అరాచకాలకు ప్రజలు బుద్ధి చెప్పారు

## సీఎం సురేష్ నాయుడు



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ వైసిపి మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ఐదు సంవత్సరాలు చేసిన అరాచకాలకు ప్రజలు బుద్ధి చెప్పారని పేర్కొన్నారు. ఆదివారం సి ఎం సురేష్ నాయుడు కార్యక్రమం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ ఓటమి పాలయ్యాక ఈ వీఎంలు ట్యాంపరింగ్ అని మాట్లాడడం సిగ్గు చేటు అని అన్నారు. ఇప్పుడు జరగబోయే పరిపాలనలో ఏవిధంగా క్రికెట్ బుకీల పరిస్థితి ఏవిదంగా ఉంటుందో, ఎంత మాత్రం ఎవరు కాపాడుతారో చూద్దాం వారికి సపోర్టుగా వచ్చావంటే మీరు కూడా భాగస్వాములే అని అన్నారు. రాజకీయం కోసమే అన్నా క్యాంటీన్ పెడుతున్నాను అని నేను చెప్పాను, రోజు 5000 మందికి భోజనం పెట్టాను. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మా అమ్మ చెప్పింది జీవిత కాలం రోజుకు 2000 మందికి అన్నదానం కొనసాగిస్తానని చెప్పి ప్రజల ఓట్లు దండుకోవడానికి డ్రామాలాడావు అని అన్నారు. అన్నా క్యాంటీన్ త్వరలోనే ప్రభుత్వం మొదలు పెడుతున్నార ని తెలిపారు. రెండు మూడు రోజుల్లో ప్రజలకు నువ్వు తీసుకున్న మున్సిపాలిటీ స్థలంలో రాజన్న భోజనం మొదలు పెడితే పెట్టినట్లు, లేదా అక్కడే మేము అన్నా కాంటీన్ ఏర్పాటు చేసి ప్రజలకు భోజనమందిస్తాం అని తెలిపారు. మీ పార్టీ కి సపోర్ట్ చేసిన పోలీసు అధికారులను, రెవెన్యూ అధికారులను వదిలిపెట్టమని అన్నారు. శివపార్వతుల సాక్షిగా మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రాజన్న క్యాంటీన్ మొదలు పెట్టాలని కోరుతున్నాం అని వారు కోరారు. ప్రజలు కూటమి టిడిపి , బిజెపి , జనసేన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నా తమ్ముడు సి.ఎం రమేష్ నాయుడుని అనకాపల్లిలో ఎంపీగా అత్యధిక మెజార్టీతో గెలిపించిన ప్రజలకు సహకరించిన మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం లో మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ కామిశెట్టి బాబు, ముక్తియర్, ఖలీల్, తదితరులు పాల్గొన్నారు.

# చిట్వేలి సత్యమ్మ తల్లి ఉత్సవాలలో ఎమ్మెల్యే, బత్యాల, ముక్కా వరలక్ష్మి



చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి ప్రజల ఆరాధ్య దేవత ఉత్సవాలు ప్రారంభమైన విషయం అందరికీ తెలిసినదే అమ్మవారిని కోడూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్నారు ఆమె మాట్లాడుతూ చిట్వేలిలో ప్రజలందరికీ మంచి జరగాలి అందుకోసం తమ ఫౌండేషన్ ద్వారా విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు అమ్మవారిని దర్శించుకున్న వారిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భత్యాల చంగల రాయుడు ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ సాయి వికాస్ రెడ్డి రాజు గుంట సర్పంచ్ గుత్తి నరసింహ ఎంపీటీసీ నాగార్జున తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాకర్ల సుబ్బరాయుడు రామాంజనేయులు చిట్వేలు ఉప సర్పంచ్ ఉమామహేశ్వర్ రెడ్డి కాకర్ల నాగార్జున పాల్గొన్నారు

# ప్రయాణికులకు అసౌకర్యంగా చిట్వేల్ ఆర్టీసీ బస్టాండ్

## పూర్తి చెత్త చెదారంతో నిండిపోయిన మరుగుదొడ్లు





చిట్వేలి మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలం ఆర్టీసీ బస్టాండు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తుంది పత్రికలలో వచ్చిన వార్తలకు తక్షణమే స్పందించిన అధికారులు కొంతవరకు అక్కడ పరిస్థితులను పరిసరాలను పరిశుభ్రంగా చేయడం అక్కడ కొంతమంది ఆర్టీసీ అధికారులు కూడా ఉండడం సమంజసంగా ఉన్నప్పటికీ ప్రయాణికులు అక్కడ దిగిన వారికి మరుగుదొడ్లు అందుబాటులో లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు పైనం చూడడానికి మాత్రమే పైకి శుభ్రంగా ఉంటుంది లోపల మరుగుదొడ్లు లాంటివి చూస్తే అసౌకర్యంగా అపరిశుభ్రతగా ఉండడం గమనించవచ్చు బహిరంగ బహిర్గతంగా ఉన్న ప్రదేశాలను మాత్రం శుభ్రంగా తీర్చిదిన్నప్పటికీ మరుగుదొడ్లు వదిలేయడం వల్ల ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు అలాగే అక్కడ ఆర్టీసీ బస్టాండు గోడ పైన దట్టమైన చెట్లు ఏపుగా పెరుగుతున్నప్పటికీ కూడా అధికారులు అలా వదిలివేయడం వారి నిర్లక్ష్యానికి ప్రత్యేకగా చెప్పవచ్చు ఇక్కడఅధికారుల నిర్లక్ష్యం ప్రస్ఫుటంగా కనబడుతుంది ఆర్టీసీ అధికారులు తమకు ఏమి సంబంధం లేదు అన్నట్లుగా వ్యవహరించడం తీవ్ర విమర్శలకు తావిస్తుంది ప్రజలకు ప్రయాణికులకు కనీస సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత ఆర్టీసీ బస్టాండ్ లో ఆర్టీసీ అధికారులు భవనం పైన ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని లేకపోతే భవనానికే ప్రమాదం ఏర్పడుతుందని ప్రజలు అధికారులను హెచ్చరిస్తున్నారు

# సమాజంలో తండ్రి పాత్ర అమోఘం



కడప పాత కలెక్టరేట్ మేజర్‌న్యూస్: సమాజంలో తండ్రి పాత్ర అమోఘం, అనిర్వచనీయమని ఇంటాక్ కడప చాప్టర్ కన్వీనర్‌లయన్‌కె.చిన్నపరెడ్డి పేర్కొన్నారు. ఫాదర్స్‌డేని పురస్కరించుకుని ఆదివారం ఇంటాక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వందేళ్లు పూర్తి చేసుకున్న చప్పిడి వెంకటరెడ్డి అనుభవాలను పరిచయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కుటుంబంలో కుమారుడు తనకంటే పెద్ద స్థాయిలో ఉండాలని కోరుకునే వ్యక్తి నాన్న అన్నారు. పిల్లలకు ఏ కష్టం రానీయకుండా, వారికి కష్టాలు తెలియకుండా పెంచి పెద్ద చేసే గొప్ప మనసు తండ్రిది అన్నారు. అలాంటి తండ్రుల త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం వెంకటరెడ్డి మాట్లాడుతూ నాటి నుంచి నేటి వరకు రాగి సంగటిని ఆహారంగా తీసుకోవడమే తన ఆరోగ్య రహస్యమన్నారు. కల్మషం లేని మనసుతో పరస్పరం గౌరవించుకుంటూ బతకడం వల్లనే సమాజంలో కూడా ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమం లో ఆది రవికుమార్, రిటైర్డు డీఎస్పీ రాజశేఖరరెడ్డి, ఇంటాక్ సభ్యులు బోగాల కొండారెడ్డి, రాఘవేంద్ర వర్మ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రసాహిత్య అకాడమీ పురస్కార గ్రహీతలకు అభినందనలు

కడప కల్చరల్ మేజర్ న్యూస్: కేంద్రసాహిత్య అకాడమీ 2024 ప్రకటించిన పురస్కారాలు పొందిన పి.చంద్రశేఖర్ ఆజాద్, రమేష్ నాయక్ కార్తీక్ లకు సి.పి.బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సంచాలకులు ఆచార్య టి. రామప్రసాదరెడ్డి, సిబ్బంది అభినందనలు తెలియ జేశారు. ఈ సందర్భంగా రామప్ర సాదరెడ్డి మాట్లాడుతూ చంద్రశేఖర్ ఆజాద్ రచించిన 'మాయాలోకం' బాలల కథా సంపుటికి అకాడమీ బాలసాహిత్యంలో పురస్కారం ప్రకటించిందని, రమేష్ నాయక్ కార్తీక్ రచించిన కథల సంపుటి 'ధావ్లో' కు కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారం లభించింద న్నారు. చంద్రశేఖర అజాద్ వెలువరించిన పుస్తకాల్లో రోడ్డు మీద గులాబీ (కథల సంపుటి), పి.చంద్రశేఖర అజాద్ కథలు (కథల సంపుటి), అహానికి రంగుండదు (నవల), ఫ్యామిలీ ఫోటో (నవల), అడవి (నవల), కిడ్నాప్ కిడ్నాప్ (నవల), శ్వేతపత్రం (నవల), మహావృక్షం (నవల) లాంటివి ప్రధానమైనవన్నారు. రమేష్ నాయక్ కార్తీక్ బంజారా సమాజం యొక్క జీవనశైలి గురించి ప్రముఖంగా బంజారీ భాషను తెలుగు లిపిలో, తెలుగులో మరియు ఆంగ్లంలో కూడా రాస్తారన్నారు. ఆయన రచనలు పొయెట్రీ ఎట్ సంగమ్, ఇండియన్ పీరియాడికల్, లైవ్ వైర్, ఔట్‌లుక్ ఇండియా, నెదర్ క్వార్టర్లీ, బోర్డర్‌లెస్ జర్నల్‌లో ప్రచురించబడ్డాయన్నారు. పి.చంద్రశేఖర్ ఆజాద్, రమేష్ నాయక్ కార్తీక్ లకు బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రం సహాయ పరిశోధకులు డా.చింతకుంట శివారెడ్డి, డా.భూతపురి గోపా లకృష్ణ, గ్రంథాలయ సహాయకులు జి.హరిభూషణరావు, ఎన్.రమే శ్‌రావు, జూనియర్ అసిస్టెంట్లు ఆర్. వెంకటరమణ, ఎం.మౌనిక, సిబ్బంది అభినందనలు తెలియజేశారు

## జులై 7న కర్నూలు లో జాతీయ స్థాయి సమావేశం

కడప సిటి మేజర్‌న్యూస్: జులై 7న కర్నూలు లో ప్రపంచ మానవ హక్కుల అవగాహన సంఘం జాతీయ స్థాయి సమావేశం జరగనుందని ఆ సంఘం జాతీయ చైర్మన్ కాసల కోనయ్య తెలిపారు ఆదివారం నగర పరిధిలోని వినాయక నగర్ వద్ద గల ఓ ప్రయివేటు భవనం లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు దేశంలోని అనేక రాష్ట్రాలనుంచి తమ సంఘం ప్రతినిధులు హాజరవుతున్నట్లు చెప్పారు కర్నూలు లో జరుగు సమావేశంలో సంఘం విధి విధానాలు, హక్కుల పరిరక్షణ కోసం నిర్ణయాలు తీసుకోవడం జరుగు తుందని చెప్పారు. ప్రతి జిల్లానుంచి ప్రతి ఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు ఈ సమావేశంలో రాయల సీమ రీజనల్ మీడియా చైర్మన్ రాఘవ, రాయలసీమ నాయకులు సురేష్, రామకృష్ణ, జాకీర్ బాషా,జి సుబ్బలక్ష్మి, సుబ్బారెడ్డి, గౌస్ మొద్దీన్ , కానగల సుబ్బరామయ్య తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి,జనసేన కలిసే పులివెందుల అభివృద్ధికి కృషి చేస్తాయి

## దాసరి రవిశంకర్



కడప సిటి మేజర్ న్యూస్: పులివెందుల నియోజకవర్గంలో 2024 అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ బలోపేతానికి కృషి చేసిన జనసేన పార్టీ కార్యకర్తలకు ప్రతి ఒక్కరికీ గుర్తింపు లభిస్తుందని పులివెందుల తెలుగు దేశం పార్టీ బాధ్యుడు బీటెక్ రవి తెలిపారు ఏపి లో ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసినందున పులివెందుల నియోజకవర్గం లోని ఏడు మం డలాలను అభివృద్ధి పరిచి జనసేన పార్టీని బలోపేతం చేసిన పార్టీ అధ్యక్షుడు,ఉప ముఖ్యమంత్రి పం చాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి , నీటి సరఫరా, పర్యావరణం, అటవీ శాఖ లను నిర్వహిస్తున్న కేబినెట్ మంత్రి పవన్ కళ్యాణ్ నాయక త్వంలో జనసేన పార్టీ మరింత బలోపేతం కావాలని పులివెందుల నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు దాసరి రవిశంకర్ ఆదివారం ఒక ప్రకటనలో ఆశాభావం వ్యక్తంచేశారు

## జూలై 1 నుంచి ఎల్ ఎల్ బి రెగ్యులర్ సప్లిమెంటరీ పరీక్షలు

కడప వైవీయూ, మేజర్‌న్యూస్: యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని న్యాయ కళాశాలలో చదువుతున్న ఎల్ ఎల్ బి (ఐదేళ్లు, మూడేళ్ల) విద్యార్థులకు సెమిస్టర్ పరీక్షలు జులై 1వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు వై వి యు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు. ఐదేళ్ల బి ఏ ఎల్ ఎల్ బి, మూడేళ్ల ఎల్.ఎల్.బి ( రెగ్యులర్) ఒకటో సెమిస్టర్ పరీక్షలు 1,3,5,8,10 తేదీల్లో జరుగుతాయ న్నారు. అలానే 3,5 ఏళ్ల ఎల్.ఎల్.బి సప్లిమెంటరీ పరీక్షలు ఇదే తేదీలలో ఉంటాయన్నారు. యోగి వేమన విశ్వవిద్యాలయం కేంద్రంగా జరిగే ఈ పరీక్షలకు విద్యార్థులు హాజరు కావాలని ఆయన కోరారు.

# జిల్లా ప్రజలకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

రాయచోటి, జూన్ 16 : మత సామరస్యానికి ప్రతీక అయిన అన్నమయ్య జిల్లా వాసులకు సకల శుభాలతో పాటు ఆయురారోగ్యాలు అందాలని, అందరి జీవితాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షిస్తూ.. రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ యం. అభిషిక్త్ కిషోర్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదినం అత్యంత ఆరాధ్యమైనది మరియు ప్రీతికరమైనదన్నారు. ముస్లిం ఆరాధ్య గ్రంథం దివ్యఖురాన్ ప్రకారం సమాజంలో త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. ఎంతో పవిత్రంగా జరుపుకునే ఈ పండుగ దానగుణానికి, త్యాగానికి ప్రతీక అన్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాన్ని నింపాలని వారు ఆకాంక్షించారు.

**శుభాకాంక్షలు తెలిపిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

బక్రీద్ సందర్భంగా జిల్లా కలెక్టర్ తోపాటు పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి, ఎంఎల్ సీలు, ఎమ్మెల్యేలు, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ తదితరులు ఆదివారం ఒక ప్రకటనలో జిల్లా ప్రజలందరికీ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలిపిన యాదవ సామాజిక వర్గం నాయకులు,



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు టిడిపి జిల్లా కార్యదర్శి పోలు మురళీ కృష్ణ యాదవ్ యాదవ సామాజిక వర్గం నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బిసి యాదవ సామాజిక వర్గానికి ప్రాధాన్యతను ఇచ్చి పల్ల శ్రీనివాస్ యాదవ్‌ను రాష్ట్ర అధ్యక్షునిగా, గొలుసు పార్థసారథి, సత్య కుమార్ యాదవ్‌లను మంత్రివర్గంలోకి తీసుకోవడం హర్షించదగ్గ విషయం అని బద్వేలు నియోజకవర్గ పార్టీ నాయకులు కార్యకర్తలు సామాజిక వర్గం అభిమానులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసినారు. చంద్రబాబు నాయుడు ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసి బాణాసంచ పేల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు రాష్ట్ర యాదవ్ సంఘాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసి ఘనంగా సన్మానించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కలసపాడు పోరుమామిళ్ల కాశినాయన మండలాల యాదవ్ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అమరావతి రైతుల 1631 రోజుల ఉద్యమం వృధా కాలేదు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్ నాయుడు

రాజంపేట మేజర్‌న్యూస్ : బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంద్యాల జిల్లా ఇన్చార్జి పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ అమరావతి రాజధానిగా ఉండాలని గతంలో 2014లో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం చేసిన తీర్మానం నరేంద్ర మోడీ నాయకత్వంలో వేసిన పునాది నీ కాదని 2019లో వచ్చిన జగన్మోహన్ రెడ్డి అమరావతి రైతుల్లో నోట్లో మట్టి కొట్టి మూడు రాజధానులు పేరుతో కాలయాపన చేసి ఐదు సంవత్సరాల రైతులని ఇబ్బంది పెట్టారు కానీ అమరావతి రైతులు ఏ రోజు వెనుకడుగు వేయక శాంతియుతంగా తమ లక్ష్యం నెరవేరే దానికి అన్ని వర్గాల ప్రజల మద్దతు కోరుతూ 1631 రోజులు ఉద్యమం చేయడం అంటే సామాన్యమైన విషయం కాదు వారందరికీ కూడా పేరుపేరునా శిరస్సు వంచి నమస్కారాలు చేయవచ్చు ఎందుకంటే మొత్తం రైతులు అందరి మనుష్ల్ని కలిసి వేసే విధంగా మీ ఉద్యమం సాగిన విధానం అందరికీ స్ఫూర్తిదాయకం మీరు అనుకున్న లక్ష్యం తిరిగి చంద్రబాబు నాయుడు గత ఎన్డీఏ నాయకత్వంలో ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన పిమ్మటే రాష్ట్ర రాజధాని అమరావతి ఉంటుందని చెప్పి జంగిల్ క్లియరెన్స్ వెంటనే చేపట్టడం కారణంగా అమరావతి రైతులందరూ కూడా వారు చేసిన 1631 రోజుల ఉద్యమం విర మించుకున్నారు మరొకసారి రైతులందరికీ కూడా భారతీయ జనతా పార్టీ తరఫున మీకు ప్రత్యేక కృతజ్ఞతలు అని తెలిపారు. 2019 ఎన్నికల ముందర జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ అమరావతి లోనే నేను ఇండ్లు నిర్మించుకుంటాను అమరావతి రాజధానిగా ఉంటుందని ఇంకా ఎక్కువ ఎకరాల అవసరమని నమ్మబలికి అనంతరం అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి అమరావతిని పూర్తిగా నిర్లక్ష్యం వహించి మూడు రాజధానులు పేర్లతో ఐదు



సంవత్సరాలు కాలయాపన చేయడమే కాకుండా రైతులకు ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన కవులు కూడా ఇవ్వకుండా వారి మీద అనేక కేసులు బనాయించి వారిని పూర్తిగా ఇబ్బంది పెట్టి పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఎక్కడైనా ఏ దేశంలో అయినా రైతు కంట కన్నీరు వస్తే ఆ ప్రాంతం సుభిక్షంగా ఉండదని రైతులను ఎవరైతే ఏడిపిస్తారో వారి జీవితంలో మట్టి కొట్టుకుపోవడం మనం చూసాం అలాగే ఈ ఎన్నికల్లో వారికి కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకుండా రాష్ట్ర ప్రజలు తీర్పు ఇచ్చారని ఇది అమరావతి రైతులందరూ విజయమని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్టీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పి మస్తానయ్య, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాపయ్య. బిజెపి పట్టణ అధ్యక్షులు ఏ.గుణవర్మ, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి హరిప్రసాద్, బిజెపి నాయకులు తోట నగేష్, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.